


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర్ రెడ్డి శనివారం 07-05-2022 సంపుటి : 03 సంచిక : 232 పేజీలు : 4 వెల : రూ 3-00


# వైఎస్సార్ రైతు భరోసా..



తాడేపల్లి: వ్యవసాయ శాఖపై తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. రైతు భరోసా, రైతులకు పంట బీమా చెల్లింపు, సబ్సిడీపై రైతులకు వ్యవసాయ ఉపకరణాల పంపిణీ, ఖరీఫ్ సన్నద్ధత, కిసాన్ డ్రోన్లు, మిల్లెట్ పాలసీ, పంట మార్పిడి తదితర అంశాలపై సీఎం సమగ్ర సమీక్ష జరిపారు.మే 16న రైతు భరోసా, జూన్ 15 లోగా రైతులకు పంట బీమా పరిహారం. అదే నెలలో 3వేల ట్రాక్టర్లు సహా, 4014 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో వ్యవసాయ ఉపకరణాలు పంపిణీ చేయనున్నారు. 402 హార్వెస్టర్లను కూడా కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లకు ప్రభుత్వం ఇస్తోంది. రైతు భరోసా కేంద్రాలు ఎఫ్ఏఓ చాంఫియన్ అవార్డుకు ఎంపికైన నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులను సీఎం అభినందించారు. తోట బడి కార్యక్రమంలో మామిడి, అరటిపై కరదీపికను సీఎం విడుదల చేశారు. బ్యాంబు ట్రీ (వెదురు) బై ప్రొడక్ట్స్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. చదవండి: చంద్రబాబుకు భయం, బాధ అందుకే.. మంత్రి కాకాణి కౌంటర్‌మే 16న రైతు భరోసా, జూన్ 15లోగా పంట బీమా పరిహారం చెల్లింపుఖరీఫ్ సీజన్ నాటికి రైతుల చేతిలో పెట్టుబడులు పెట్టేలా కార్యాచరణ ఉండాలి: సీఎంమే 16న రైతు భరోసా ఇవ్వాలిన్ 15 లోగా రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలిదీనివల్ల ఖరీఫ్ సీజన్ నాటికి రైతుల చేతిలో పెట్టుబడులు పెట్టినట్టు అవుతుంది, వారికి చాలా వరకు ఉపయోగపడుతుందిజూన్ మొదటివారంలోనే రైతులకు 3వేల ట్రాక్టర్లతో కలిపి 4014 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో వ్యవసాయ ఉపకరణాలు పంపిణీ402 హార్వెస్టర్లను కూడా కమ్యూనిటీ హైరింగ్‌సెంటర్లకు ఇస్తున్న ప్రభుత్వం క్రాపింగ్ చాలా ముఖ్యమైనది:ఆర్బీకే, ఇ-క్రాపింగ్ అన్నవి చాలా ముఖ్యమైన అంశాలుగ్రామస్థాయిలో ఆర్బీకేల కార్యకలాపాలు, ఇ? క్రాపింగ్ ఈ రెండు అంశాలూ మిళితం కావాలిఆర్బీకేల ద్వారా కార్యకలాపాలు సమగ్రంగా ఉండాలిఆర్బీకే కార్యకలాపాలు సమర్థవంతంగా, పారదర్శకంగా ఉండాలిసోషల్ ఆడిట్ కూడా సక్రమంగా నిర్వహించి రైతులకు పథకాలు వర్తింపు చేయాలిపంటల బీమా దగ్గర నుంచి ప్రతి పథకానికి సంబంధించిన లబ్ధిదారుల జాబితాను ఆర్బీకేల్లో ఉంచాలిదీనికోసం ఎస్‌ఓపీలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలిసీఎం యాప్ పనితీరుమీద అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలివ్యవసాయ ఉత్పత్తుల్లో పెరుగుదల:రాష్ట్రంలో వ్యవసాయ రంగ పరిస్థితులను వివరించిన అధికారులు2021 ఖరీఫ్‌లో 90.77 లక్షల ఎకరాల్లో పంటలు సాగురబీ 2021-22లో 54.54 లక్షల ఎకరాల్లో పంటసాగు2020-21లో ఆహార ఉత్పత్తులు 165.07 లక్షల మెట్రిక్ టన్నులు,2021-22లో 171.7 లక్షల మెట్రిక్ టన్నులుగత ఏడాదితో పోలిస్తే..

## సీఎం జగన్ కీలక ఆదేశాలు..

## వ్యవసాయ శాఖపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష

ఈఏడాది 4శాతం అధికంగా వ్యవసాయ ఉత్పత్తులు2021 ఖరీఫ్‌లో వరి, మినుములు, పెసలు, పత్తి ఉత్పత్తులు గత ఏడాదితో పోలిస్తే.. పెరుగుదల2021?22రబీలో ఆశాజనకంగానే వ్యవసాయ ఉత్పత్తులురాష్ట్రంలో అనుకూల పరిస్థితులతో వరుసగా మూడో పంటకూ రైతులుఇప్పటివరకూ 66,803 హెక్టార్లలో మూడోపంట సాగు రికార్డుఇది లక్ష హెక్టార్లు దాటే అవకాశాలున్నాయన్న అధికారులుగత ఏడాదితో పోలిస్తే 477శాతం పెరిగిన మూడో పంట సాగు విస్తీర్ణంఖరీఫ్ 2022కు పూర్తిగా సన్నద్ధమయ్యాయన్న అధికారులుకావాల్సిన విత్తనాలను అందుబాటులో ఉంచుకున్నామన్న అధికారులుఎరువులు కూడా అందుబాటులో ఉంచుకుంటున్నామన్న అధికారులుఇప్పటికే 6 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లా స్థాయి నుంచి ఆర్బీకే స్థాయి వరకు సిద్ధం చేసుకున్నామన్న అధికారులుసాగునీటికి ఎక్కడా కూడా ఇబ్బందులు రాకుండా సకాలంలో నీళ్లు విడుదల చేసే అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులుసాగునీటికి ఎక్కడా, ఎలాంటి ఇబ్బందులు లేవన్న అధికారులుఅందరితో మాట్లాడి సాగునీటి విడుదలపై కార్యాచరణ సిద్ధంచేసుకోవాలన్న సీఎం.ఆర్బీకేల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ వ్యవసాయ సలహామండళ్లతో సమావేశాలు నిర్వహించి షెడ్యూలు రూపొందించుకోవాలన్న సీఎంసీసీఆర్సీపైన అందరికీ అవగాహన కల్పించాలన్న సీఎంకౌలు రైతులకు దీనివల్ల మేలు జరుగుతుందన్న సీఎంసీసీఆర్సీ పెంచడంవల్ల కౌలు రైతులకు అన్నిరకాలుగా ప్రభుత్వ సహాయం అందుతుంది: సీఎంవీలైతే ప్రతి ఇంటికీ వెళ్లి సీసీఆర్సీపై అవగాహన కల్పించాలన్న సీఎంసీసీఆర్సీ వల్ల రైతు హక్కుకు ఎలాంటి భంగం కలగదని, దీనిపై పూర్తిస్థాయి సమాచారాన్ని వారికి వివరించాలన్న సీఎంఅన్ని వివరాలతో ముఖ్యమంత్రిగా నా తరఫు నుంచి ఒక లేఖ పంపించండియూనివర్శిటీల ద్వారా ఆరునెలల ఇంటర్న్‌షిప్ ఆర్బీకేల్లో ఉండేలా కోర్సులను రూపొందించాలని ఇదివరకే చెప్పాంవారిచ్చే పరిశీలన, సలహాల కారణంగా మరింత మెరుగుపడుతుందిఆర్బీకేల కార్యకలాపాలపై నిరంతరం పరిశోధన కూడా ఉంటుందిదీనివల్ల అన్నిజిల్లాలో నాణ్యమైన కరెంట్ రావడమే కాక, రైతులకు సేవలు మెరుగవుతాయిరాజకీయంగా లబ్ధికోసం మీటర్ల వ్యవహారంపై దుష్ప్రచారం చేస్తున్నారుదీన్ని తిప్పికొట్టి, రైతులకు జరుగుతున్న మేలును వివరించాలి

# టీచర్ అవతారమెత్తిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి

విశాఖపట్నం: స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉష శ్రీ చరణ్ టీచర్ అవతారమెత్తారు. విశాఖలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె శుక్రవారం సందర్శించారు. అక్కడ చిన్నారులకు ప్రభుత్వం నుంచి అందుతున్న ఆహార పదార్థాలు ఇతర అంశాలను పరిశీలించారు.



చిన్నారులతో కలిసి మెనూ భోజనాన్ని తీసుకున్నారు. అంతకు ముందు ఆమె చిన్నారులను వివిధ అంశాలపై ప్రశ్నించారు. టీచర్ మాదిరిగా వారితో రైమ్స్ చదివించారు. చిన్నారులు కూడా హుషారుగా మంత్రి ఉష శ్రీ చరణ్‌తో గడిపారు. అనంతరం ఆమె గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేశారు. అయిదేళ్లు నిండిన చిన్నారులకు ప్రీ గ్రాడ్యుయేషన్ చేశారు

# జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల ఆంధ్రాగా మారింది : చంద్రబాబు

అమరావతి: సీఎం జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల ఆంధ్రాగా మారిందని టీడీపీ అధినేత చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ



మూడేళ్లు గడుస్తున్నా ఏపీలో ఒక్క కొత్త పరిశ్రమ రాలేదని విమర్శించారు. గంజాయి, ఆతీబీణబకు ఏపీని అడ్డాగా మార్చారని ధ్వజమెత్తారు. ఏపీలో లాటరైట్ గనులను అక్రమంగా భారతీ సిమెంట్స్‌కు జగన్‌రెడ్డి దోచిపెడుతున్నారని ఆరోపించారు. పేదల ఇంటి నిర్మాణానికి అందుబాటులో లేకుండా సిమెంట్ ధరలు పెరిగిపోయాయని తెలిపారు. "జగన్‌కు సవాల్ చేస్తున్నాం. టీడీపీ, వైసీపీ సంక్షేమంపై చర్చకు మేం సిద్ధం. మా సవాల్‌కు జగన్‌రెడ్డి సిద్ధమా" అని చంద్రబాబు సవాల్ విసిరారు.

# మంత్రి బొత్స రాజీనామా చేయాలి : ఏబీవీపీ

అమరావతి : ప్రశ్నపత్రాల లీక్‌ల వ్యవహారాన్ని అరికట్టడంలో విద్యాశాఖ మంత్రి విఫలమయ్యారంటూ ఏబీవీపీ నాయకులు బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారి తీసింది. కార్యాలయంలోకి చొచ్చుకెళ్తుందుకు ప్రయత్నించిన ఏబీబీపీ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఇరువురు మధ్య తోపులాట జరిగింది . నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి పదవికి బొత్స వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రశ్నపత్రాల లీక్‌లతో విద్యార్థులు భవిష్యత్‌ను కోల్పోయ్యే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా వరుసగా పత్రాల లీక్‌లు జరుగుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# సైన్స్ అబద్ధం చెప్పదు.. కానీ మోదీ చెబుతారు: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ: కోవిడ్ మరణాలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన నివేదికపై రాహుల్ గాంధీ స్పందించారు. ఇండియాలో కోవిడ్ వల్ల 47 లక్షల మంది మరణించినట్లు డబ్ల్యూహెచ్‌వో చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఆ రిపోర్ట్‌ను ప్రభుత్వ వర్గాలు ఖండిస్తున్నాయి. దీనిపై ఇవాళ రాహుల్ తన ట్విట్టర్‌లో రియాక్ట్ అయ్యారు. ప్రభుత్వం పేర్కొన్నట్లు 4.8 లక్షల మంది కాదు అని, కోవిడ్ వల్ల ఇండియాలో 47 లక్షల మంది చనిపోయినట్లు రాహుల్ తెలిపారు. ఈ అంశంలో సైన్స్ అబద్ధం చెప్పదని, కానీ మోదీ సర్కార్ అవాస్తవాలు చెబుతున్నట్లు ఆయన ఆరోపించారు. కుటుంబసభ్యుల్ని కోల్పోయిన వారిని గౌరవించాలని, ఆ ఫ్యామిలీలకు నష్టపరిహారం కింద 4 లక్షలు ఇవ్వాలని తన ట్విట్టర్ రాహుల్ కోరారు.

## నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి : ఏపీ హోం మంత్రి

అమరావతి : అనకాపల్లి జిల్లాలో చిన్నారిపై లైంగిక దాడి ఘటనపై ఏపీ హోం మంత్రి తానేటి వనిత తీవ్రంగా స్పందించింది. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీని ఆదేశించారు. అనకాపల్లి, శ్రీ సత్యసాయి జిల్లాలో బీ ఫార్మసీ విద్యార్థిని తేజశ్విని ఘటనలపై ఆరా తీశారు. ఉన్నతాధికారులతో ఆమె ఫోన్లో మాట్లాడి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆదేశించారు.అనకాపల్లి బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

# మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కన్నుమూత

హైదరాబాద్: మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కన్నుమూశారు. హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. శ్రీకాళహస్తి నుంచి ఐదుసార్లు



ఎమ్మెల్యేగా ఆయన గెలిచారు. ఉమ్మడి ఏపీలో మంత్రిగా పనిచేశారు. ఆయన స్వగ్రామం శ్రీకాళహస్తి సమీపంలోని ఊరందూరు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా బొజ్జల పనిచేశారు.1994-99లో రోడ్లు భవనాలు శాఖ మంత్రిగా ఆయన పనిచేశారు. 2014లో చంద్రబాబు క్యాబినెట్‌లో అటవీ శాఖ మంత్రిగా బొజ్జల పని చేశారు. 2004-09లో కాంగ్రెస్ నేత ఎస్‌సివి నాయుడు చేతిలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఓటమి చెందారు. 2019 ఎన్నికల్లో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుమారుడు సుధీర్‌రెడ్డి శ్రీ కాళహస్తి నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

# అంకుర సంస్థల సంస్కృతిని విశ్వవిద్యాలయాలు ప్రోత్సహించాలి,

## విద్యార్థుల్లో ఆ స్ఫూర్తిని పెంచాలి - ఉపరాష్ట్రపతి



చండీగఢ్, మే 6, అంకుర సంస్థల (స్టార్టప్) సంస్కృతిని ప్రోత్సహించటంతో పాటు, విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామిక స్ఫూర్తిని పెంపొందించాలని గౌరవ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు విశ్వవిద్యాలయాలకు పిలుపునిచ్చారు. ఆలోచనలతో పాటు, మెలకువలు అందించేందుకు, అవకాశాలు అందుకునే చొరవ పెంపొందించే విషయం తరగతి గదులు పోషించాల్సిన పాత్రను ఆయన నొక్కి చెప్పారు. విద్యను అభ్యసిస్తున్న కాలంలోనే ఇంటర్న్ షిప్, శిక్షణా కార్యక్రమాల ద్వారా పని పట్ల అవగాహన పెంపొందించేలా విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు.శుక్రవారం చండీగఢ్ లో జరిగిన పంజాబ్ విశ్వవిద్యాలయ 69వ స్నాతకోత్సవ వేడుకల్లో ఉపరాష్ట్రపతి ప్రసంగిస్తూ, సాధించిన దానితో సంతృప్తి పొందకుండా, ఉన్నతంగా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉన్నత విశ్వవిద్యాలయాల సరసన మేటిగా నిలిచే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఉపాధ్యాయులకు నిరంతర వృత్తిపరమైన అభివృద్ధిని అందించే వాతావరణాన్ని విశ్వవిద్యాలయాలు కల్పించాలన్న ఉపరాష్ట్రపతి, అధ్యాపకులు క్షేత్రస్థాయి నుంచి అభివృద్ధి మీద దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ఆర్థిక వ్యవస్థ, పరిశ్రమలకు పునరుజ్జీవాన్ని అందేంచే మేధో సంపత్తి హక్కుల కింద అమలు చేయగల పేటెంట్ల మీద విశ్వవిద్యాలయాలు దృష్టి సారించాలని పేర్కొన్నారు. మెరుగైన పరిశోధన ఫలితాల కోసం పరిశ్రమలు ? విశ్వవిద్యాలయాల అనుసంధానతను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నూతన ఆవిష్కరణలు, అత్యాధునిక పరిశోధనల ద్వారా జ్ఞాన విప్లవం విషయంలో విశ్వవిద్యాలయాలు ముందంజలో ఉండాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పిన ఉపరాష్ట్రపతి, మరింత పటిష్టమైన విధానాలను రూపొందించేలా విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వం మధ్య పరస్పర సన్నిహిత సహకారం అవసరమని సూచించారు. మంచి నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని పిలుపునిచ్చిన ఉపరాష్ట్రపతి, విద్య జీవితంలో సానుకూల పరివర్తనకు, సామాజిక ఐక్యత, సంఘటిత జాతీయ అభివృద్ధికి దారితీయాలని ఆయన ఆకాంక్షించారు. తరగతి గదుల్లో అందించే జ్ఞానం, నైపుణ్యాలు, వైఖరులపై మనందరి కలల భారతం నూతన సామర్థ్యాలతో నిర్మితమౌతుంది ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ గురునానక్ సూచించిన సత్ (నిజాయితీ, సత్యమైన ప్రవర్తన. ), సంతోఖ్ (సంతృప్తి), దయా (కరుణ), నిమ్రత (నమ్రత) మరియు ప్యార్ (ప్రేమ) వంటి ఐదు సద్గుణాలను ఉటంకించిన ఆయన, ఈ అంశాలు మనకు జీవితంలో స్ఫూర్తిని పంచుతాయని తెలిపారు.ప్రపంచాన్ని సానూకూలంగా మార్చేందుకు విద్యార్థులు తమ జ్ఞానాన్ని ఉపయోగించాలన్న ఉపరాష్ట్రపతి, దేశం ఎదుర్కొంటున్నసవాళ్ళ పరిష్కారం కోసం క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు. అత్యున్నత లక్ష్యంతో దేశ భవిష్యత్ కోసం పని చేసేందుకు యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నూతన జాతీయ విద్యావిధానం ? 2020 జాతీయ అభివృద్ధిలో నేరుగా విద్యాసంస్థలు నిమగ్నం కావడానికి కావలసిన రోడ్ మ్యాప్ ను అందిస్తుందన్న ఆయన, ఇది దేశంలోని ఉన్నత విద్యాసంస్థలను విజ్ఞాన ఆర్థిక వ్యవస్థ సవాళ్ళ వైపు మళ్ళించేందుకు ప్రయత్నిస్తుందని తెలిపారు. డిజిటల్ విశ్వవిద్యాలయం, వర్చువల్ ల్యాబ్ లను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందించిన ఉపరాష్ట్రపతి, ఇటువంటి కార్యక్రమాలు విస్తృతమైన సానుకూల ప్రభావాన్ని చూపుతాయని, ఉన్నత విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావడంమే గాక, అందరికీ సమాన అవకాశాలను కల్పిస్తుందన్నారు. దేశంలో ఉన్నత విద్యారంగంలో గర్వించదగిన స్థానాన్ని సంపాదించుకున్న పంజాబ్ విశ్వవిద్యాలయాన్ని అభినందించిన ఆయన, భవిష్యత్తులో ప్రపంచంలోని విశ్వవిద్యాలయాల సరసన గౌరవప్రదమైన స్థానాన్ని అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్, ప్రొఫెసర్ అజయ్ కుమార్ సూద్, స్వదేశీ వ్యాక్సిన్ తయారీ మార్గదర్శకులు డా. కృష్ణ ఎల్లా, సుచిత్రాఎల్లాసహాపలువురు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్, హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, హరియాణా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, కేంద్ర వాణిజ్య మంత్రి సోం ప్రకాష్ పంజాబ్ విశ్వవిద్యాలయ ఉపకులపతి విక్రమ్ నాయర్ సహా అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

శనివారం 07-05-2022

## కరోనా దెబ్బకు చదువుల విలవిల

సకల అసౌకర్యాల బందిఖానా బాల్యం. తలిదండ్రులో, ఇతర సన్నిహితులో చేయూత ఇచ్చి, మంచిచెడ్డలు చూసుకుంటే తప్ప తమంత తాముగా తమ కాళ్ల మీద నిలబడే పరిస్థితి బొత్తిగా వుండనిది బాలలకే. వారి తర్వాత కాళ్లూ చేతులూ వుడిగిపోయి మంచాన పట్టే వృద్ధులు అటువంటి దయనీయతను ఎదుర్కొంటారు. 2020 మార్చిలో విరుచుకుపడి, ఏడాదిన్నర, రెండేళ్ల పాటు ప్రపంచాన్ని కకావికలు చేసిన కరోనా మొదటి, రెండవ దశల్లో లక్షలాది మంది అకాల మరణానికి గురయ్యారు. కరోనా వల్ల ప్రపంచ వ్యాప్తంగా మరణించిన వారి సంఖ్య 55 లక్షలని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. వాస్తవ సంఖ్య ఇంతకంటే ఎక్కువే వుండే అవకాశముంది. భారతదేశంలోనే 5 లక్షల మందికి పైగా చనిపోయి వుంటారని అధికారిక సమాచారం. వాస్తవ గణాంకాల ప్రకారం వీరి సంఖ్య 15 లక్షల పైమాటేనని వార్తలు వెల్లడించాయి.కష్టపడి సంపాదించి ఇంటిని పోషించే ప్రధాన పోషకులు కొవిడ్ మృత్యువాత పడినప్పుడు ఆ కుటుంబం పరిస్థితి ఏమిటి, ముఖ్యంగా అందులోని పసిబిడ్డల భవిష్యత్తేమిటి? అనేది హృదయ విదారకమైన ప్రశ్న. ఈ ప్రశ్నకు సమాధానం కోసం చాలా కృషి జరిగింది, కాని కరోనా లాక్‌డౌన్ సంక్షోభంలో తలిదండ్రులు ఉపాధులు, ఉద్యోగాలు కోల్పోగా, బడిమానేసిన బాలల సంఖ్య ఎంత వుంటుంది అనే దానిపై ఇంత వరకు ఎటువంటి శోధన జరగలేదు. సోమవారం నాడు సుప్రీంకోర్టు ఈ విషయంపై దృష్టి పెట్టింది. కరోనా కాలంలో తలిదండ్రులు ఉద్యోగాలు, ఉపాధులు కోల్పో గా తప్పనిసరి పరిస్థితుల్లో బడి మానేసి బాల కార్మికులుగా మారిపోయిన వారికి సంబంధించిన సమాచారం లేదని, వారినెవరూ పట్టించుకోలేదని న్యాయమూర్తి ఎల్ నాగేశ్వర రావు సారథ్యంలోని ధర్మాసనం దృష్టికి సుప్రీంకోర్టుకు సహాయకారిగా పని చేస్తున్న న్యాయవాది గౌరవ అగర్వాల్ తీసుకు వచ్చారు.కొవిడ్ వల్ల సంపాదనపరులైన తల్లినో, తండ్రినో కోల్పోయి అనాథలైన బాలల విషయంలోనే శోధన జరిగిందని, చదువులు మానేసిన పిల్లలపై దృష్టి పెట్టలేదని ధర్మాసనం అంగీకరించింది. బాలల హక్కుల పరిరక్షణ జాతీయ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వాలు కొవిడ్ వల్ల తలిదండ్రులు చనిపోయిన పిల్లలపైనే దృష్టి పెడుతున్నాయి గాని, చదువులు కోల్పోయిన బాలల గురించి పట్టించుకోడం లేదని గౌరవ అగర్వాల్ చెప్పారు. విద్య బాలల ప్రాథమిక హక్కని, కరోనా వల్ల పలకా, బలపానికి దూరమైన పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని న్యాయమూర్తి నాగేశ్వర రావు అభిప్రాయపడ్డారు. 2020 మార్చి నుంచి 2021 అక్టోబర్ వరకు సాగిన ముమ్మరమైన కొవిడ్ కాలంలో దేశంలో 19 లక్షల మంది పిల్లలు అనాథలయ్యారని ఒక సమాచారం తెలియజేస్తున్నది. అయితే బాలల హక్కుల పరిరక్షణ జాతీయ కమిషన్ నిర్వహిస్తున్న బాల స్వరాజ్ వెబ్‌సైట్ వీరి సంఖ్య 1.53 లక్షలేనని అతి తక్కువగా చూపింది.లాన్సెట్ పత్రిక అధ్యయనం ప్రకారం 18 ఏళ్ల లోపు వయసు గల 52 లక్షల మంది బాలలు పోషించే తండ్రినో, తల్లినో కోల్పోయారు. కొవిడ్ రెండవ దశలో అత్యధిక సంఖ్యలో పిల్లలు అనాథలయ్యారని లాన్సెట్ తెలియజేసింది. తలిదండ్రులు ఉద్యోగాలు, ఉపాధులు కోల్పోయిన కారణంగా బడి మానేసి బలవంతపు పనిపాట్లలో చేరిన పిల్లల లెక్కింపు ఇంకా కొనసాగుతున్నదని తెలుస్తోంది. ఒక అంచనా ప్రకారం దేశ వ్యాప్తంగా 2 కోట్ల మంది బాలలు కొవిడ్ కాలంలో చదువులకు స్వస్తి చెప్పారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా ఆన్‌లైన్ బోధన అవకాశాలను కల్పించినప్పటికీ పట్టణ నిరుపేదల పిల్లలకు, గ్రామీణ బాలలకు అది అందుబాటులో లేకపోడం వల్ల దారిద్ర్యరేఖ దిగువనున్న కుటుంబాల పిల్లలకు స్మార్ట్‌ఫోనే గగనం కావడం కారణంగా ఆ సౌకర్యం వారికి ఉపయోగపడలేదు. దేశ రాజధాని ఢిల్లీలోనే 20 లక్షల మంది బాలలు కొవిడ్ వల్ల చదువుకు దూరమయ్యారని అఖిల భారత తలిదండ్రుల సంఘం అధ్యక్షులు అశోక్ అగర్వాల్ చెబుతున్నారు. పేదల పిల్లలను ఆదుకోడంలోనూ, వారికి తగిన చదువులు చెప్పించడంలోనూ స్వచ్ఛంద సంస్థలు పోషిస్తున్న పాత్ర అసాధారణమైనది.అయితే భారతీయత పట్ల కేంద్రంలోని బిజెపి పాలకుల మక్కువ మితిమీరిపోడం వల్ల స్వచ్ఛంద సంస్థలపై అది ఉక్కు పాదం మోపింది. ఈ కారణంగా మదర్ థెరెస్సా సంస్థకు విదేశీ విరాళాలపై నిషేధం విరుచుకుపడింది. పర్యవసానంగా చాలా మంది పేద పిల్లలు ఉచిత ఆశ్రయానికి, విద్యకు దూరమయ్యారు. కొవిడ్ లాక్‌డౌన్ల కాలంలో దేశంలోని 15 లక్షల పాఠశాలలు మూతపడ్డాయి. ప్రాథమిక, సెకండరీ స్థాయి పాఠశాలల్లో నమోదైన 24 కోట్ల 70 లక్షల మంది బాలల చదువులు దీని వల్ల దెబ్బ తిన్నాయి. బాల్యాన్ని బాగు చేసుకోలేని దేశం ముందడుగు వేయడం కల్ల. సుప్రీంకోర్టు చూపించిన చొరవ వల్లనైనా కొవిడ్ సంక్షోభంలో బదులకు దూరమైన బడుగు పిల్లలు మళ్లీ తరగతుల్లో చేరుతారని ఆశిద్దాం.

## ప్రారంభమైన ఎన్నికల హడావిడి

విజయవాడ, మే 6, తెలుగు రాష్ట్రాలలో రాజకీయం సెగలు కక్కుతూ రగులుతోంది. విమర్శలు, ప్రతి విమర్శలతో పార్టీల నేతలు వాతావరణాన్ని వేడెక్కిస్తున్నారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే.. రాజకీయ హడావుడి మొదలైపోయింది. తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం అక్కడ ఏమైనా ఎన్నికలు జరుగుతున్నాయా అనిపించేలా ఉంది. ఈ పరిస్థితిపై తెలంగాణ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన పొలిటికల్ టూరిజం స్పాట్ ఒక్క తెలంగాణ రాష్ట్రానికే కాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాలకూ అతికినట్టుగా సరిపోతుంది. తెలంగాణలో మరో ఏడాదికిముందే ఎన్నికల వేడి రగులుకుంటే.. ఎపిలో రెండేళ్లకు ముందే రాజకీయ సెగలు రగులుతున్నాయి. తెలంగాణలో ఇప్పటికే బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు తోడు వైఎస్ షర్మిల పాదయాత్రలతో బిజిగా ఉన్నారు. కాంగ్రెస్, బీజేపీలలాగే షర్మిల విమర్శల టార్గెట్ కూడా తెరాసాయె. బిఎస్పిలో చేరిన మాజీ ఐపిఎస్ ప్రవీణ్ కుమార్ కూడా అధికార పార్టీపై విమర్శల వాగ్బాణాలతో రాజకీయ వేడి రగిలేందుకు తన వంతు శ్రమ పడుతున్నారు. రాష్ట్రంలో ఇక సెలబ్రిటీల పర్యటనలు జోరందుకుంటున్నాయి. బిజెపి అధ్యక్షుడు నడ్డా కూడా ఇప్పటికే రాష్ట్రానికి చేరుకున్నారు. బండి సంజయ్ పాదయాత్రలో పాల్గొంటారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా రెండ్రోజుల పర్యటనకు తెలంగాణకు వస్తున్నారు. శుక్రవారం వరంగల్ సభతో పాటు, శనివారం హైదరాబాద్ లో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాహుల్ పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ సన్నాహక సభలూ, సమావేశాలతో క్యాడర్ లో ఉత్సాహాన్ని నింపింది. చాలా రోజుల తరువాత తెలంగాణ కాంగ్రెస్ లో సమరోత్సాహం కనిపిస్తున్నదని పరిశీలకులు సైతం వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లాలో పాదయాత్రతో ప్రజల దగ్గరకు వెళ్లారు. పార్టీ నేతలు కూడా విభేదాలు మరచి ఐక్యంగా ముందుకు సాగుతున్నారు.రాహుల్ పర్యటన తరువాత ఈ ఐక్యత ఎంతవరకు అన్నది పక్కన పెడితే ప్రస్తుతానికి మాత్రం కాంగ్రెస్ లో గతంలో ఎన్నడూ లేని విధంగా సమష్టితత్వం కనిపిస్తున్నది. హోం మంత్రి అమిత్ షా కూడా తెలంగాణ పర్యటనకు త్వరలో రానున్నారు. మండుటెండల్లో రాజకీయ యాత్రలతో పొలిటికల్ హీట్ను మరింతగా పెంచేస్తున్నారు. ఆంధ్రలో కూడా ఇదే పరిస్థితి. ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉండగానే.. అధికార, విపక్షాలలో ఎన్నికల రష్ పెరిగిపోయింది. విపక్షాలను చిత్తు చేయాలని అధికార పక్షాలు, అధికార పక్షంలోకి రావాలని విపక్షాలు ఇదే మంచి తరుణం...మించితే మరి దొరకదు అన్న లెవెల్లో హడావుడి చేసేస్తున్నాయి. వైకాపా వైఫల్యాలపై తెలుగుదేశం దూకుడు అధికార పార్టీని ఆత్మరక్షణలో పడేసింది. రెండేళ్లకు ముందే ఎపిలో విపక్ష టిడిపి సమరశంఖం పూరించేసింది. బాదుడే బాదుడు నినాదంలో ప్రజలలోకి వచ్చేసింది. తెలుగుదేశం అధినేత చంద్రబాబు జిల్లాల పర్యటనలతో ఎన్నికల ప్రచార శంఖారావం మోగించేశారు. కార్యకర్తల్లో భరోసా నింపేందుకు అధినేత చంద్రబాబు ఎన్నికల వార్ ప్రకటించారు. ఆయన ప్రసంగాలకు వస్తున్న ప్రజా స్పందన తెలుగుదేశం శ్రేణుల్లో ఉత్సాహాన్నినింపుతుంటే.. అధికార వైసీపీ క్యాడర్ లో నిరుత్సాహం గూడుకట్టుకుంటోంది.

## నానికి ఇంటి పోరు

విజయవాడ, మే 6, పేర్ని నాని.. ఏపీలో తాజా మాజీ మంత్రి.. రవాణా, సమాచార శాఖలు నిర్వహించారు.మూడేళ్లు మంత్రి పదవిని అనుభవించారు. సీఎం జగన్ కోరిక మేరకు ఒక్కసారిగా మాజీగా మారిపోయారు. మంత్రి పదవిలో ఉన్నంత కాలం నానిలో మంచి చమత్కారే కనిపించాడు. మీడియా నుంచి ఎదురయ్యే ప్రశ్నలకు కాస్త వాస్తవాన్నీ.. మరికాస్త వ్యంగ్యాన్ని జోడించి జవాబులిచ్చేవారు. అయితే.. చేతిలో పవర్ పోవడంతో ఆయన ఇప్పుడు కోరలు పీకేసిన పాము మాదిరిగా అయిపోయారంటున్నారు. తనను పదవి నుంచి పీకేయడంతో పేర్ని నాని అలిగిన వైనం స్పష్టంగా బయటపడకపోయినా.. మౌనం అయితే వహించిన దాఖలాలే కనిపిస్తున్నాయి. మొన్నటికి మొన్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తన నియోజకవర్గానికి వస్తే.. పేర్ని నాని ఆయన పర్యటన దరిదాపుల్లోకి రాకపోవడం అందరి దృష్టికీ వచ్చింది.పేర్ని నాని తన తండ్రి పేర్ని కృష్ణమూర్తి వారసుడిగా రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 1999లో కాంగ్రెస్ అభ్యర్థిగా మచిలీపట్నంలో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2004, 2009లో జరిగిన ఎన్నికల్లో మచిలీపట్నం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు. 2011లో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ విఫ్ గా పనిచేశారు. 2013లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వైసీపీలో చేరారు. 2014లో జరిగిన ఎన్నికల్లో పేర్ని నాని టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర చేతిలో 16 వేలకు పైబడి ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో నానికి 59 వేల 403 ఓట్లు పోలయ్యాయి. ఇక 2019 ఎన్నికలు వచ్చే సరికి పేర్ని నాని మళ్లీ పుంజుకుని మచిలీపట్నం నుంచే సుమారు 6 వేల ఓట్ల మెజార్టీతో టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర పైనే గెలిచారు. అప్పుడాయనకు 66 వేల 141 ఓట్లు వచ్చాయిపేర్ని నాని మంత్రి పదవిలో ఉన్నప్పుడు తన సామాజికవర్గానికే చెందిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై బాగా విరుచుకుపడేవారు. పవన్ కళ్యాణ్ ను పార్ట్ టైం పొలిటీషియన్ అని.. బీజేపీని ప్రేమిస్తూ.. చంద్రబాబుకు కన్నుకొడుతున్నారంటూ.. పవన్ మాటలు మారుస్తారని, నిలకడ లేని రాజకీయ నేత అని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక ప్యాకేజీని పాచిపోయిన లడ్డూతో పోల్చిన పవన్ కళ్యాణ్ బీజేపీ చంక ఎక్కారని ఘాటు విమర్శలు చేశారు. అలాగే ప్రజా సమస్యలపై గళమెత్తుతున్న టీడీపీ పైనా పేర్ని నాని ఒంటికాలిపై లేచి మరీ విమర్శలు గుప్పించారు.మచిలీపట్నం నియోజకవర్గం ఓటర్లలో సగానికి పైగా బీసీలు ఉన్నారు. పేర్ని నాని సామాజికవర్గం ఓటర్లు కూడా అధిక సంఖ్యలోనే ఉంటారు. కొన్ని గ్రామాల్లో అయితే.. కాపులదే పైచేయి. అయితే.. పవన్ కళ్యాణ్ పై చేసిన కామెంట్ల కారణంగా ఆ సామాజికవర్గం ఓటర్లు పేర్ని నానిపై ఈ సారి బాగా గుర్రుగా ఉన్నారంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఇక పేర్ని నానికి మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదని వారు తెగేసి చెబుతున్నారట. ఇక మచిలీపట్నంలో నియోజకవర్గంలో టీడీపీకి మంచి పట్టు ఉంది. టీడీపీ అభ్యర్థిగా కొల్లు రవీంద్ర గతంలో మంచి మెజార్టీతోనే నెగ్గారు. ఈ సారి మళ్లీ మచిలీపట్నంలో టీడీపీకే మెజార్టీ ఓట్లు లభించే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఒక పక్కన పవన్ కళ్యాణ్ ను కించపరిచేలా కామెంట్లు చేయడం, మరో పక్కన ఎన్నికల ఫలితాలను తారుమారు చేయగల సంఖ్యలో బీసీ సామాజికవర్గాలు

ఉండడం కూడా పేర్ని నానికి ఈ సారి విజయావకాశాలు తగ్గిపోయే చాన్స్ ఉందంటున్నారు. నియోజకవర్గం అభివృద్ధికి పేర్ని నాని చేసిందేమీ లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొద్ది రోజుల క్రితం వరకు పేర్ని నాని, కొడాలి నాని ఇసుక లారీలు యధేచ్ఛగా తిరిగాయని, వారిద్దరూ ఇసుక దోపిడీ చేశారని స్థానికంగా చెబుతున్నారు. మచిలీపట్నం చుట్టుకప్కల తోడేసిన ఇసుకను హైదరాబాద్ వరకు తరలించుకుపోయేవారనే విమర్శలు ఉన్నాయి. పేర్ని నాని మంత్రి అయిన తర్వాత సొంత ఆస్తులు బాగా కూడబెట్టారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.దానికి తోడు జగన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం హయాంలో ఏపీ ఆర్థికంగా దిగజారిపోవడం, అభివృద్ధి జాడే లేకపోవడం, ఓటర్లకు కావాల్సిన కనీస అవసరాలు కూడా కల్పించలేక చతికిలపడిపోయిన వైసీపీకి వ్యతిరేకత పెరిగిపోతుండడం కూడా పేర్ని నానికి చేదు అనుభవాన్ని మిగిల్చే అవకాశం ఉందంటున్నారు. వీటితో పాటు మచిలీపట్నం నియోజకవర్గంలో సమస్యలు కూడా మూడేళ్లు మంత్రిగా పనిచేసిన పేర్ని నాని అంతగా పరిష్కరించలేదనే విమర్శలు ఉన్నాయి.మొత్తం మీద ఎన్నో వ్యతిరేకతలను నెత్తిన మూటకట్టుకున్న పేర్ని నానికి ఈ సారి మచిలీపట్నం నియోజకవర్గంలో గెలుపు అవకాశాలు కనుచూపు మేరలో కనిపించడం లేదని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## జగన్ కు సినీ ఇండస్ట్రీ షాక్

గుంటూరు, మే 6, ముగ్గురు హీరోలు..మూడు సినిమాలు.. ముగ్గురూ మామూలు హీరోలు కాదు. అశేష్ అభిమాన గణం వారి సొంతం. ఒకరు మెగా హీరో,మరొకరు సూపర్ స్టార్, ఇంకొకరు పాన్ ఇండియా స్టార్. కరోనా విజృంభణ కారణంగా ఏళ్ల తరబడి వీళ్ల సినిమాల కోసం ఆయా హీరోల అభిమానులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఆ నిరీక్షణ అలా కొనసాగుతుండగానే.. ఆంధ్రప్రదేశ్ లో సినిమా టికెట్ల వివాదం తెరమీదకు వచ్చింది. వినోదం పేదలకు అందుబాటులోకి తీసుకురావాలంటూ ఏపీలో సినిమా టికెట్లను భారీగా తగ్గించేస్తూ జగన్ సర్కార్ నిర్ణయించింది. వెంటనే అమలులోనికి తీసుకువచ్చేసింది. జగన్ ఈ హఠాత్ నిర్ణయం వెనుక రాజకీయ నాయకుడిగా క్రియాశీలంగా ఉండి ఏపీ సర్కార్ ను విమర్శలతో దనుమాడుతున్న పవన్ కళ్యాణ్ సినిమాను, విపక్ష పార్టీ ఎమ్మెల్యే అయిన బాలకృష్ణ సినిమాను దెబ్బ కొట్టాలన్న ఉద్దేశంతోనే జగన్ సర్కార్ టికెట్ల వివాదాన్ని తీసుకువచ్చిందన్న విమర్శలు వెల్లువెత్తాయి. వాటిని వేటినీ లెక్క చేయకుండా జగన్ తన నిర్ణయంతో మొండిగా నిలబడిపోయారు. సరిగ్గా ఈ సమయంలోనే సినీ పరిశ్రమ టికెట్ల విషయంలో ఏపీ సర్కార్ తో రాయబారాలు నడిపింది. మొత్తబడినట్లు కనిపించిన జగన్ ఆయన లక్ష్యం అని అందరూ అనుకుంటున్న రెండు సినిమాలూ అంటే పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన భీమ్లా నాయక్, బాలకృష్ణా హీరోగా నటించిన అఖండ సినిమాలు విడుదలయ్యే వరకూ నిర్ణయాన్ని మార్చుకోలేదు. ఈ లోగా మెగా హీరో చిరంజీవి, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సూపర్ స్టార్ మహేష్ బాబులు జగన్ తో బేటీ అయ్యారు. ఏపీలో సినిమా టికెట్లపై పునరాలోచించాలని కోరారు. అందుకు జగన్ అంగీకరించేశారు. టికెట్ల విషయంలో జగన్ తన నిర్ణయం మార్చుకోవడానికి భీమ్లానాయక్, అఖండ సినిమాలు విడుదలయ్యే వరకూ వేచి చూశారు. ఆ తరువాత టికెట్ల పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. ఆ తరువాత జగన్ ను కలిసిన ముగ్గురు హీరోలలో ఇద్దరు హీరోల సినిమాలు విడుదలయ్యాయి. అ రెండూ బాక్సాఫీస్ వద్ద ఫట్ మన్నాయి. ఇండస్ట్రీ డిజాస్టర్ గా నిలిచాయి. ప్రభాస్ నటించిన పాన్ ఇండియా మూవీ రాధేశ్యామ్, మెగాస్టార్ నటించిన మెగా మూవీ ఆచార్యలు ఫ్లాప్ అయ్యాయి. ఆ స్థాయి హీరోల సినిమాలు ఇంతటి డిజాస్టర్ కావడం అన్నది సాధారణంగా జరగదు. ఓపెనింగ్స్ లోనే సాధారణంగా బయ్యర్లు, నిర్మాతలూ ఒడ్డెక్కేస్తారు. కానీ ఆశ్చర్యకరంగా ఈ రెండు సినిమాలూ కూడా మంచి ఓపెనింగ్స్ ను రాబట్టలేకపోయాయి.

## అక్రమ కట్టడాలను కట్టుకున్న వారిపై కఠిన చర్యలు తప్పవు

కౌతాళం శుక్రవారం కౌతాళం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ ప్రెస్ మీట్ కు ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు హైకోర్టు సీనియర్ అడ్వొకేట్ పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ కౌతాళం మండల కేంద్రంలో కొన్ని నెలల క్రిందట ఒక బిల్డింగ్ ను పంచాయితీ అప్రూవల్ లేకుండా నిర్మించారని ఈ ఒక్క బిల్డింగ్ ను నాలుగు అడుగుల రోడ్డును ఆక్రమించి బిల్డింగ్ను కట్టడం జరిగిందని పన్నెండు అడుగులు ఉన్న రోడ్డును నాలుగడుగులు ఆక్రమించారని వాపోయారు. ఈ బిల్డింగ్ కు సంబంధించిన బీజాపూర్ మహానంది తండ్రి తయప్ప బిల్డింగ్ పై మారుతి (తండ్రి కానకప్ప) హైకోర్టులో కేసు వేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ యొక్క కేస్ ను హైకోర్టులో విచారణ జరగగా ఈ బిల్డింగ్ ను పడగొట్టాలని హైకోర్టు డైరెక్షన్ ఇచ్చిందని అన్నారు.×అదేవిధంగా ఈ బిల్డింగ్ విషయంలో బీజాపూర్ మహానంది మరియు కొంతమంది అధికారులు తప్పుడు సమాచారాన్ని హై కోర్టుకు ఇవ్వడంతో ఇదే విషయంపై హైకోర్టులో కూడా విచారణ జరగగా వీరు ఇచ్చిన సమాచారాన్ని తప్పుడు సమాచారంగా

**పురుషోత్తం రెడ్డి**

**అక్రమంగా నిర్మించిన బిల్డింగ్ ను పడగొట్టాలని హైకోర్టు ఆర్డర్స్ పాస్ చేయడం జరిగింది**

**న్యాయ స్థానాన్ని తప్పుదోవ పట్టించిన వారిపై హైకోర్టు సీరియస్**

భావిస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది మరియు ఒక ఉన్నతమైన న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించిన బీజాపూర్ మహానంది బ/నీ తయప్ప మరియు కౌతాళం ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ వీరిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని హైకోర్టు తీర్పునిస్తూ ఆర్డర్స్ పాస్ చేయడం జరిగింది అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు హైకోర్టు సీనియర్ అడ్వొకేట్ పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ మరియు కౌతాళం మండల అధ్యక్షుడు వెంకన్న ,కామవరం వెంకట్రెడ్డి ,హల్వి మైబు, రామకృష్ణ,వివిధ గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలల్లో 4.77 లక్షల టన్నులే సేకరణ

విజయవాడ, మే 6,రాష్ట్ర వ్యాప్తంగా రబీ ధాన్యం సేకరణ నత్తనడకన కొనసాగుతోంది. ధాన్యం సేకరణ ప్రారంభించి రెండు నెలలు పూర్తయినా ఇప్పటి వరకు 4.77 లక్షల టన్నులే ఆర్‌బికెల ద్వారా ప్రభుత్వం సేకరించింది. దీని మొత్తం విలువ రూ.933.39 కోట్లు. రాష్ట్రంలో 221 మండలాల్లో, 1,701 ఆర్‌బికె సెంటర్లు ధాన్యం సేకరణ చేపట్టాయి. అయినప్పటికీ ధాన్యం సేకరణ ఊపందుకోవడం లేదు. ఆర్‌బికె అధికారులు, పౌరసరఫరాలశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇ-క్రాప్‌లో పంట నమోదు చేసుకున్న రైతులను అధికారులు పట్టించుకోకపోవడం వల్ల మిల్లర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. దీన్ని ఆసరాగా తీసుకుంటున్న మిల్లర్లు రైతులను ఇష్టారీతిన దోచుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా.. అధికారులు మౌనం పాటిస్తున్నారు. పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ ద్వారంపూడి భాస్కరరెడ్డి మిల్లర్లకు పెద్దదిక్కుగా ఉండడంతో వారు చెలరేగిపోతున్నా.. అధికారులు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని రైతులే చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లోనూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న 50 లక్షల టన్నుల ధాన్యాన్ని పౌరసరఫరాల సంస్థ సేకరించలేకపోయింది. రబీ ధాన్యం సేకరణ కూడా ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యం 45లక్షల టన్నులు సేకరిస్తుందా, లేదా అనేది ఒక ప్రశ్న.రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ ధాన్యానికి రూ.1,960 మద్దతు ధర ఇస్తున్నా... రైతుల నుంచి ఆర్‌బికె అధికారులు ధాన్యం సేకరించడంలో చొరవ చూపడం లేదు. దీనికి గల కారణం మిల్లర్లు ఆర్‌బికె అధికారులను డబ్బు, ఇతర రూపాల్లో ప్రలోభాలకు గురిచేస్తున్నారని సమాచారం. దీనివల్ల ఆర్‌బికె అధికారులు రైతులు తెచ్చిన ధాన్యానికి వంకలు పెట్టడంతో రైతులు మంచి ధర ఇచ్చేవారి కోసం ఎదురుచూస్తున్నారు. అటువంటి సమయంలో రైతులను మిల్లర్లు తమవైపు తిప్పుకుని, మద్దతు ధర ఇవ్వకుండా, క్వింటాల్‌కు రూ.100 నుంచి రూ.200 తగ్గించి ఇస్తున్నారు.రైతుల నుంచి ధాన్యం సేకరించిన ప్రభుత్వం ఆ డబ్బులను రైతుకు 21 రోజులు పూర్తయిన తర్వాత ఖాతాల్లోకి జమ చేస్తోంది. అధిక సందర్భాల్లో 21 రోజులు గడిచిన వెంటనే ఇచ్చిన దాఖలాలు తక్కువే. రెండు నుంచి మూడు నెలల సమయం గడిచినా డబ్బులు అందని పరిస్థితులూ పౌరసరఫరాలశాఖలో లేకపోలేదు. ఈ తంతు ఖరీఫ్ సీజన్‌లో జరిగింది. దీంతో రైతులు తమ అత్యవసరాలకు డబ్బులు సకాలంలో అందడం లేదని, మిల్లర్లకు ధాన్యం ఇచ్చే పరిస్థితి వస్తోంది. అనివార్యంగా రైతు దోపిడీకి గురవుతున్నాడు.

## ఢమాల్ మన్న నిమ్మధరలు



ఏలూరు, మే 6, ఇటీవల వరకూ ఆశాజనకంగా ఉన్న నిమ్మ ధర ప్రస్తుతం ఒక్కసారిగా పడిపోయింది. మార్చిలో కిలో రూ.180 పలికిన నిమ్మ... ఏప్రిల్‌లో రూ.వందకు తగ్గి ఇప్పుడు ఏకంగా కిలో రూ.30కు పతనం కావడంపై రైతులు లబోదిబోమంటున్నారు. పంట మార్కెట్‌కు వచ్చే సమయంలో వ్యాపారులంతా సిండికేట్‌గా మారి నిమ్మ ధర తగ్గించేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది దిగుబడి భారీగా తగ్గిపోయిందని, ధర సైతం తగ్గిపోవడంతో నష్టాలు మూటగట్టుకోవాల్సి వస్తోందని ఘొల్లుమంటు న్నారు. ముఖ్యంగా కౌలు రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు.జిల్లాలో దాదాపు 50 వేల ఎకరాల్లో రైతులు నిమ్మ సాగు చేస్తున్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏలూరు, దెందులూరు, గోపాలపురం, జంగారెడ్డిగూడెంలో నిమ్మ మార్కెట్లు ఉన్నాయి. సీజన్‌లో రోజుకు 200 లారీల వరకూ నిమ్మ ఎగుమతి జరుగుతుంది. ధర నిలకడగా ఉండడం లేదు. పంట మార్కెట్లోకి రానప్పుడు ధర ఎక్కువగా ఉంటోంది. పంట మార్కెట్‌కు వచ్చేసరికి వ్యాపారులు సిండికెట్‌గా ఏర్పడి ధర భారీగా తగ్గించేస్తున్నారు.పరిస్థితులు అనుకూలిస్తే ఎకరాకు వంద నుంచి 150 బస్తాల వరకూ నిమ్మ దిగుబడి వస్తుంది. 50 కిలోలను ఒక బస్తాగా పరిగణిస్తారు. అక్టోబర్, నవంబర్, మార్చి, ఏప్రిల్, మే నెలలు ఈ పంటకు సీజన్ సమయం. ఈ ఏడాడి నిమ్మ తోటలకు తెగుళ్లు సోకడంతో కాపు తగ్గిపోయింది. ఎకరాకు 20 నుంచి 50 బస్తాలలోపే దిగుబడి వస్తోంది. నిమ్మతోటకు ఎకరం ఒక్కంటికీ ఏడాదికి రూ.50 వేల కౌలు చెల్లించవలసి ఉంటుంది. ఎకరాకు రూ.50 వేలు వరకూ పెట్టుబడి అవుతుంది. అంటే కౌలు రైతులకు దాదాపు రూ.లక్ష వరకూ ఖర్చవుతుంది. ఈ ఏడాది నిమ్మ దిగుబడి తగ్గినా మొదట్లో ధర బాగుండడంతో రైతులు ఆనందపడ్డారు. ప్రస్తుతం వారి ఆనందర ఆవిరైంది. ధర ఇంకా తగ్గిపోయే పరిస్థితి ఉందని రైతులు చెబుతున్నారు. దిగుబడి ఉంటే ప్రస్తుత ధరతో కొంతైనా బయట పడేవారు. దిగుబడి తగ్గడం, ధర తగ్గడంతో ఖర్చులు కూడా రాని పరిస్థితి ఏర్పడిందని రైతులు తెలిపారు. కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారుధర అమాంతం తగ్గించి రైతుల నుంచి నిమ్మ పంటను వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్లో మాత్రం నిమ్మ ధర ఏ మాత్రమూ తగ్గలేదు. డజను నిమ్మకాయలను సోమవారం రూ.వందకు విక్రయించారు. రైతులు, వినియోగదారులు నష్టపోతుండగా దళారులు భారీగా లాభపడుతున్నారు.

## భారీగా కరెంట్ బకాయిలు

విజయవాడ, మే 6, విద్యుత్ పంపిణీ సంస్థలకు చెల్లించాల్సిన బిల్లులను పలు పరిశ్రమలు చెల్లించడం లేదు. అవి నడిచేందుకు అవసరమైన విద్యుత్‌ను వాడుకొని బిల్లు ఎగవేతదారులుగా మిగిలారు. ఏడేళ్ల నుంచి రూ.కోట్లు చెల్లించకుండా తప్పించుకున్నాయి. మొత్తం మూడు డిస్కమ్‌ల పరిధిలో సుమారు రూ.508 కోట్ల బకాయిలు పరిశ్రమల నుంచి రావాల్సి ఉంది. ఈ బిల్లులకు సంబంధించిన అంశాన్ని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటుకు మూడు డిస్కమ్‌లు అప్పగించాయి. వీటిపై విచారణ జరిపించాలని ఫిబ్రవరిలో కోరాయి. దీనిపై స్పందించిన విజిలెన్స్ బిల్లుల వసూలుకు ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయాలని ఇంధనశాఖకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు చెప్పినట్లు ఇంధనశాఖ అధికారులు చెబుతున్నారు. మొత్తం మూడు డిస్కమ్‌ల పరిధిలో 1130 పరిశ్రమల నుంచి రూ.508 కోట్ల బకాయిలు పెండింగులో ఉన్నాయి. ఇందులో 87 పరిశ్రమలకు సంబంధించిన బకాయిలు రూ.147 కోట్ల చెల్లింపులపై కోర్టు వివాదాల్లో ఉన్నాయి. దీంతో మిగిలిన రూ.360 కోట్ల వసూళ్లపై డిస్కమ్‌ల వారీ ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఇపిడిసిఎల్ పరిధిలో రూ.77 కోట్లు, సిపిడిసిఎల్ పరిధిలో రూ.76 కోట్లు, ఎస్‌పిడిసిఎల్ పరిధిలో రూ.206 కోట్లు చొప్పున బకాయిలు రావాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని బిల్లు ఎగవేతదారులపై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ తెలిపినట్లు సమాచారం.

# రాష్ట్రంలో మూడో ఘటన

## బైకు పై మృతదేహం తరలింపు

నాయుడుపేట తిరుపతి జిల్లాలో మరో అమానవీయ ఘటన చోటు చేసుకుంది. రెండేళ్ల చిన్నారి మృతదేహాన్ని తండ్రి బైక్ పై తీసుకెళ్లిన ఉదంతం ఇది. మృతదేహన్నా భుజం మీద వేసుకుని ఆస్పత్రి నుంచి బైక్ పై స్వగ్రామానికి తీసుకెళ్లాడు. ఆసుపత్రిలో 108 వాహన సిబ్బంది నిబంధనల ప్రకారం మృతదేహం తరలించలేమన్నచెప్పారు. 108 వాహన సిబ్బంది నిరాకరించడంతో తండ్రి అవస్థలు పడ్డాడు. నాయుడుపేట నుంచి మృతదేహం తీసుకెళ్లేందుకు ఆటోవాలలు కుడా నిరాకరించారు. ప్రైవేటు అంబులెన్స్ కు డబ్బుల్లేక బైక్ పైనే మృతదేహం తీసుకెళ్లడానికి సిద్దం అయ్యాడా తండ్రి. బాధితుల స్వగ్రామం దొరవారిసత్రం మండలం కొత్తపల్లి. శుక్రవారం నాడు నిన్న కొత్తపల్లిలోని గ్రావెల్ గుంతలో పడి అక్షయ(2) మృతి చెందింది. ప్రమాదవశాత్తు గ్రావెల్ గుంటలో పడి అన్న, చెల్లెలు నీట మునిగారు. అది చూసిన గొర్రెల కాపారి గ్రావెల్ గుంతలో పడిన శ్రవంత్ ను కాపాడాడు. అక్షయ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆస్పత్రికి తరలించారు. నాయుడుపేట ఆస్పత్రికి తరలించేలోగా చిన్నారి మృతి చెందింది

# ధాన్యం నిల్వల కోసం గోదాములు నిర్మాణం

## -ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి రైతాంగం కష్టించి పండించిన ధాన్యం నిల్వల కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున గోదాముల నిర్మాణం చేపడుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, టేస్కాబ్ చైర్మన్ కొండూరీ రవీందర్రావు లు పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం లోని కాల్వశ్రీరాంపూర్ మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో 35,65,500రూపాయలతో నిర్మించ తలపెట్టిన గోదాం నిర్మాణానికి, ఓదెల మండలం పొట్లపల్లి లో 63 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన గోదాము, సహకార సంఘ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ ..రైతాంగం శ్రేయస్సే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. చందు లో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు, రైతు బీమా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి, ఛైర్మెన్ లు చదువు రామచంద్రారెడ్డి,గజావెల్లి పురుషోత్తం, మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య,రైతు బంధు మండలాధ్యక్షుడు నిదనపురం దేవయ్య, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష, ,వైస్ ఛైర్మెన్ కామిడి సంధ్య, సర్పంచ్ ఆడెపు శ్రీదేవి, ఎంపీటీసీ పాల్గొన్నారు..

# జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ ల లే ఔట్లు సిద్దం

విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ లో మధ్యతరగతి ఆదాయ వర్గాలకు జగనన్న స్మార్ట్ టౌన్ షిప్స్ స్కీమ్ ను సీఎం గత నెలలో సబ్బవరం పర్యటన సందర్భంగా ప్రారంభిం చారని విశాఖ జిల్లా కలక్టర్ మల్లికార్జున తెలిపారు. విశాఖపట్నం మరియు విజయనగరం జిల్లాలో మొత్తం 6 లేఔట్లు సిద్ధం చేయడవె??నదన్నారు. విశాఖ జిల్లాలో జి.యస్.అగ్రహారం, పాలవలస, రామవరం లో మొత్తం 4 లేఔట్లుకు గాను 150, 200, 240 చదరపు గజాల విస్తీర్ణం లో 2,311 రెసిడెన్షియల్ ప్లాట్లు సిద్దం చేయ డం జరుగుతుందన్నారు. మధ్య తరగతి ఆదాయ వర్గాలకు అందుబాటు ధరలతో ప్రణాళికా బద్ధమైన ఫ్యూచర్ లేఔట్ రూపకల్పన చేశారన్నారు . ప్రభుత్వం ఉద్యోగులకు ప్రతీ లేఔట్లో 10% ఫ్లాట్ లను రిజర్వు చెయ్యడమే కాకుండా ధరలో 20% రాయితీ ఇవ్వబ దునని, పెన్షనర్ లకు ప్రతి లేఔట్ లో 5 % ప్లాట్లు రిజర్వ చేయబడుతుందన్నారు.కమ్యూనిటి హాల్, పాఠశాలలు, షాపింగ్ స్థలాలు, బ్యాంక్, హెల్త్ సెంటర్, వార్డ్ సచివాలయం, మరియు ఇతర సౌకర్యాలు కల్పిం చి, మంచినీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్, వీధి దీపాల తో కూడిన నాణ్యమైన సదుపాయలు కూడా కల్పిస్తా మని పేర్కొన్నారు.

# తృటిలో తప్పిన ప్రమాదం

## అగ్నికి ఆహుతి అయిన మోటార్ సైకిల్

నెల్లూరు నెల్లూరు జిల్లా చిట్టమూరు మండల పరిధిలోని చిల్లమూరుపంచాయితీ కలుగుర్తి పాడు సమీపంలో యాకసిరి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు హీరో స్ప్లెండర్ మోటార్ సైకిల్ పై సూళ్లూరుపేట కు పని నిమిత్తమై వెళ్లి తిరిగి యాకసిరికి వెళ్తుండగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన ట్యాంక్ వద్ద సన్నగా పెట్రోల్ లీక్ కావడంతో మోటారు సైకిల్ నుండి మంటలు చెలరేగడంతో గమనించిన స్కూటర్ రిస్టులు మోటార్ సైకిల్ వదిలేసి పక్కకు దూకడంతో పెను ప్రమాదం తప్పింది చూస్తుండగానే మోటార్ సైకిల్ తగలబడిపోయింది. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.

# గరివిడిలో రాష్ట్ర మంత్రులు బొత్స, సీదిరి పర్యటన

విజయనగరం విజయనగరంజిల్లా గరివిడిలో రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, సీదిరి అప్పలరాజు లు శుక్రవారం పర్యటించారు. గరివిడి పశు వైద్య కళాశాలలో పశువైద్య చికిత్స సముదాయం, పశుగణ క్షేత్ర సముదాయం, విద్యార్థుల వసతి గృహ సముదాయం మంత్రులు సిదిరి అప్పలరాజు, బొత్స సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే కంబాల జోగులు, జిల్లా కలెక్టర్ సూర్యకుమారి, వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ వి. పద్మనాభ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విశాఖ శ్రీ శారదాపీఠంలో శంకర జయంతి వేడుకలు

విశాఖపట్నం విశాఖ శ్రీ శారదాపీఠంలో శంకర జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర చేతులమీదుగా విశేష పూజలు నిర్వహించారు. స్వరూపానందేంద్ర మాట్లాడుతూ ఆది శంకరులు అవతరించకపోతే భారతదేశం అతలాకుతలమయ్యేది. హైందవ జాతిని నిలబెట్టిన అవతారమూర్తి

ఆదిశంకరులని అన్నారు. ఆదిశంకరులు అందరివాడు...ఏ వర్గానికో పరిమితం కాదు. వైష్ణవులు, శైవుల మధ్య భేదాలు సృష్టించే ఉన్మాదులు మళ్ళీ తయారయ్యారు. ఈ పరిస్థితుల్లో శంకర తత్వం విస్తృతం కావాల్సిన అవసరముంది. శంకర జయంతిని కేంద్ర ప్రభుత్వం జాతీయ దినోత్సవంగా ప్రకటించాలి. ప్రతి ఇంటా భగవంతునితో సమానంగా ఆదిశంకరుని చిత్రపటం ఉంచాలి. పిల్లలు విద్యాలయాలకు వెళ్లే ముందు శంకరాచార్యునికి నమస్కరించండని అన్నారు.

# రేపిస్టులకు వైకాపా మద్దతు వల్లే రోజుకో అత్యాచారం

అమరావతి శ్రీసత్యసాయి జిల్లాలో బీఫార్మసీ విద్యార్థినిని హత్యాచారానికి పాల్పడి.. ఆత్మహత్యగా చిత్రీకరించడం దారుణమని టీడీపీ జాతీయ అధ్యక్షులు, నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి ఎమ్మెల్సీ, నారా లోకేష్ మండిపడ్డారు. వైకాపా సర్కారు రేపిస్టులకు మద్దతుగా నిలుస్తుండడంతో.. రోజుకో ప్రదేశంలో అత్యాచారాలు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీసత్యసాయి జిల్లాలో బీఫార్మసీ విద్యార్థినిని హత్యాచారం చేసి.. ఆత్మహత్యగా చిత్రీకరించడం దారుణమని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. మృతదేహంతో పోలీస్స్టేషన్ ఎదుట ధర్నాకి దిగితేగానీ పోలీసులు స్పందించకపోవడం ఘోరమని మండిపడ్డారు. బంగారు భవిష్యత్తు ఉన్న అమ్మాయి అఘాయిత్యానికి బలైతే, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తాము కోరడం యాగీ చేయడం కాదని ముఖ్యమంత్రికి చంద్రబాబు చురకలంటించారు. ప్రజల మానప్రాణాలు కాపాడాల్సిన ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తుంటే, ప్రతిపక్షంగా నిలదీయడం తమ బాధ్యత అని తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి స్పందించాలంటే ఇంకెంతమంది మహిళలు బలవ్వాలని నిలదీశారు.

# సిరివెళ్లకు పవన్ కళ్యాణ్ రాకతో వైసీపీలో వణుకు

ఆళ్ళగడ్డ ఈనెల ఎనిమిదో తేదీన సిరివేళ్ల కు జనసేనఅధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రాక సందర్భంగాఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ ఆఫీస్ లో జనసేన నాయకులు మైలేరి మల్లయ్య మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు 8వ తేదీ ఆదివారం ఆళ్లగడ్డ నియోజకవర్గం, సిరివెళ్ల గ్రామానికి రచ్చబండ కార్యక్రమంలో ఆత్మహత్య చేసుకున్న130 కౌలు రైతు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున చెక్కుల పంపిణీ చేస్తారని తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మూడు వేల మంది కౌలు రైతులు అప్పుల భారంతో ఆత్మహత్య చేయుకున్నారని, ఈ ఆత్మహత్యలకు ప్రత్యక్షంగా వైసీపీ కారణం రైతు దేశానికి వెన్నెముక రైతన్న ఈ రోజు అప్పులబాధతో చనిపోతుంటే రైతు బతికి ఉన్నప్పుడు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించని ప్రభుత్వం,ఎరువుల ధరలను తగ్గించని ప్రభుత్వం రైతులు చనిపోయిన తర్వాత ఏడు లక్షల రూపాయలు ఇస్తాను అనడం సిగ్గుచేటని తెలియజేశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 50 మందికి పైగా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, పవన్ కళ్యాణ్ గారు సిరివెళ్ల గ్రామానికి వస్తున్నారని తెలియగానే స్థానిక ఎమ్మెల్యే గారు సిరివెళ్ల కి వెళ్లి ఒక రైతు కుటుంబానికి చెక్కు ఇవ్వడానికి వెళ్లారు అంటే జనసేన పార్టీ

## -జనసేనాని రాకతో వైసీపీకి కౌలు రైతులు గుర్తుకు వచ్చారా? జనసేనని మల్లయ్య

పవన్ కళ్యాణ్ గారు వస్తున్నారు అని భయంతో ఇప్పుడు మీకు కౌలు రైతులు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. గత ఎన్నికలలో రెండు చోట్లా ఓడించబడిన వ్యక్తి ఆళ్లగడ్డలో జనసేన పార్టీ ఎక్కడుందన్న వ్యక్తులకు జనసేన సత్తా ఏమిటో సిరివెళ్ల రచ్చబండ కార్యక్రమంతో తెలుస్తుందని తెలియజేశారు. ఆత్మహత్య చేసుకున్న ప్రతి కౌలు రైతు కుటుంబానికి ఏడు లక్షల రూపాయలు తక్షణమే అందేలా రైతు కుటుంబాలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని అలాగే కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు కూడా మంజూరు చేయాలని వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరివెళ్ల గ్రామంలో జరగబోయే రచ్చబండ సభలో ఆళ్ళగడ్డ నియోజకవర్గం జనసైనికులు, రైతులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెంకటసుబ్బయ్య, మద్దిలేటి యాదవ్, గుర్రప్ప, నరేంద్ర యాదవ్, ప్రసాదు, తిమ్మరాజు యాదవ్, చాకలి నరసింహ, ఆంజనేయులు, రాజారాం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రుచులు అభిరుచులకు తగ్గట్టుగా డ్రీమ్ ఫిజా డాట్ కామ్ ఏర్పాటు

నెల్లూరు నెల్లూరు గ్రామీణ నియోజకవర్గం పరిధిలోని పొదలకూరు రోడ్డు, సారాయి అంగడి సెంటర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన డ్రీమ్ పిజ్జా డాట్ కాం సింహపురి ప్రజల రుచులు అభిరుచులకు తగ్గట్టుగా అధునాతన సదుపాయాలతో నూతనంగా ప్రారంభించబడిన దని డ్రీమ్ పిజ్జా డాట్ కామ్ నిర్వాహకులు పేర్కొన్నారు. డ్రీమ్ ఫిదా డాట్ కామ్ను సింహపురి ప్రజలు సందర్శించి, ఆదరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాఎక్లెషియా బాప్టిస్ట్ చర్చ్ రెవరెండ్ పాస్టర్ గంగిపోగు పీటర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన కార్యక్రమ నిర్వాహకులు కోలా ఎస్తేరు వేదాంతితో కలిసి డ్రీమ్ ఫిజా డాట్ కామ్ ను శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో

## నిర్వాహకులు కోలా ఎస్తేరు వేదాంతి

రోజురోజుకీ మారుతున్న రుచులు అభిరుచుల నూతన తరుణంలో పిజ్జా ,బర్గర్ మిల్క్ షేక్స్ ,ఐస్ క్రీమ్స్ తదితర నూతన వెరైటీలను కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో డ్రీమ్ పిజ్జా డాట్ కాం లో చికెన్, ఫిష్, వెజిటేరియన్ ,బేబీకార్న ,మష్రూమ్ ,ఆనియన్ తదితర రకాల పిజ్జాలు సింహపురి ఆహార ప్రియులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. నెల్లూరు నగర గ్రామీణ ప్రాంత ప్రజలు డ్రీమ్ డాట్ కామ్ ను సందర్శించి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె. చంద్రపాల్, శరత్, బాబు చంద్ర పాల్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కిటకిటలాడుతున్న కోచింగ్ సెంటర్లు



హైదరాబాద్, మే 6, (న్యూస్ పల్స్)రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి ప్రకటనలు వెలువడుతున్న నేపథ్యంలో కోచింగ్ సెంటర్లు కిటకిటలాడుతున్నాయి. కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగ ప్రకటనల కోసం ఎదురుచూసిన అభ్యర్థులు, ఒక్కొక్కటిగా నోటిఫికేషన్లు వెలువడుతుండటంతో ప్రిపరేషన్‌పై దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే 503 గ్రూప్ 1 ఉద్యోగాలకు, 17,291 పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. అలాగే టెట్‌కు నోటిఫికేషన్ వెలువడి దరఖాస్తుల ప్రక్రియ ముగిసింది. మరికొన్ని రోజుల్లో పలు ఉద్యోగ నోటిఫికేషన్లు వెలువడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థుల్లో అధిక శాతం కోచింగ్ తీసుకునేందుకే మొగ్గు చూపుతున్నారు.అభ్యర్థుల నుంచి డిమాండ్ మేరకు కోచింగ్ సెంటర్లు కొత్త కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఫంక్షన్ హాళ్లు, భవనాలు అద్దెకు తీసుకుంటున్నారు. అలాగే ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం బ్యాచ్‌ల వారీగా కోచింగ్‌లు ఇస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి చాలామంది నగరానికి చేరుకుని కోచింగ్ సెంటర్లు లేదా హాస్టళ్లలో ఉంటూ ఉద్యోగ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. దీంతో కోచింగ్ సెంటర్లు, గ్రంథాలయాల వద్ద హడావుడి కనిపిస్తోంది. సబ్జెక్టులవారీగా నిపుణులను ఎంపిక చేసుకుని వారు కోచింగ్ ఇచ్చే కేంద్రాలలో కోచింగ్‌లు తీసుకుంటున్నారు. చాలామంది అభ్యర్థులు ఒకే సెంటర్‌లో కోచింగ్ తీసుకోకుండా, సబ్జెక్టులవారీగా నిపుణులు అందుబాటు లో ఉన్న రెండు మూడు కోచింగ్ కేంద్రాలలో శిక్షణ తీసుకుంటున్నారు. సివిల్స్ సర్వీసెస్‌కు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు సైతం గ్రూప్ -1 పరీక్షపై దృష్టి పెడుతున్నట్లు తెలుస్తోంది. నగరంలో ఎక్కువగా అశోక్ నగర్, దిల్‌సుఖ్‌నగర్, అమీర్‌పేటలోని పలు కోచింగ్ కేంద్రాలలో గ్రూప్ -1కు సంబంధించి శిక్షణ తరగతులు ప్రారంభించాయి. గత నెల నుంచే కొత్త బ్యాచ్లు నడిపిస్తున్నాయి. గ్రూప్ 1, పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వెలువడి తాజాగా దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో మరిన్ని బ్యాచ్‌లు ప్రారంభించేందుకు కోచింగ్ సెంటర్లు కసరత్తు చేస్తున్నాయి. గ్రూప్1కు షార్ట్ టర్మ్ కోర్సు, క్రాష్ కోర్సు పేరిట ప్రత్యేకంగా మూడు నెలలకు తగినట్లుగా శిక్షణ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.రాష్ట్రంలో ఉద్యోగాల ప్రకటన వెలువడటంతో గ్రంథాలయాలకు వెళ్లే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ప్రశాంతంగా చదువుకోవచ్చనే ఉద్దేశంతో అభ్యర్థులు లైబ్రరీల బాటపడుతున్నారు. అయితే ఆయా లైబ్రరీలలో కుర్చీలు సరిపడా లేకపోవడంతో బయట నుంచి కుర్చీలు, పుస్తకాలు తీసుకుని వెళ్లి చదువుకుంటున్నారు. యూనివర్సిటీల లైబ్రరీలతో పాటు, నగరంలోని సిటీ సెంట్రల్ లైబ్రరీ, జిల్లా, పట్టణ కేంద్రాలలోని లైబ్రరీలు అభ్యర్థులతో కిటకిటలాడుతున్నాయి. అయితే లైబ్రరీలలో వేలాది పుస్తకాలు అందుబాటులో ఉన్నా అవి పోటీ పరీక్షలకు ఉపయోగపడేవి లేకపోవడంతో? సొంతంగా అవసరమైన పుస్తకాలను వెంట తెచ్చుకుంటున్నారు. ఎండాకాలం అయినప్పటికీ చెట్ల కింద, వరండాల్లో కూర్చుని పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. కొన్ని ప్రాంతాలలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి.. పోటీ పరీక్షల పుస్తకాలు పంపిణీ చేయడంతోపాటు తాగునీరు, భోజన వసతుల కల్పనకు సహకారం అందిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా స్థానికులకు 95 శాతం రిజర్వేషన్లతో వెలువడిన గ్రూప్ -1 ఉద్యోగాలకు తీవ్ర పోటీ ఉండనుంది. రాష్ట్రంలో మొదటిసారిగా అత్యధికంగా 503 గ్రూప్ 1 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో దాదాపు అధిక శాతం అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు సిద్ధమయ్యేందుకే ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. సివిల్ సర్వీసెస్‌కు సిద్ధమవుతున్న అభ్యర్థుల్లో అధిక శాతం గ్రూప్ 1 కూడా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. సివిల్ సర్వీసెస్, గ్రూప్ 1 పరీక్షల విధానం దాదాపుగా ఒకే విధంగా ఉంటుంది. ఇంటర్వ్యూ మినహా మినతా పరీక్షలు ఒకేలా ఉంటాయి. సివిల్స్‌కు ప్రిలిమినరీ, మెయిన్స్, ఇంటర్వ్యూ అనే మూడు దశలు ఉంటే గ్రూప్ 1కు ప్రిలిమినరీ, మెయిన్స్ ఉంటాయి. ఈ పరీక్షల సిలబస్ కూడా ఇంచుమించు సరిమానంగా ఉంటుంది. దాంతో సివిల్ సర్వీసెస్‌కు సిద్ధమవుతున్న అభ్యర్థుల్లో అధిక శాతం గ్రూప్ 1 కూడా సిద్ధం కానున్నారు. ఈ అభ్యర్థులకు సివిల్ సర్వీసెస్ పరీక్షలతో పాటు గ్రూప్ 1 సిలబస్‌ను అనుసంధానం చేసుకుంటూ సిద్ధమయ్యే అవకాశం ఉంటుంది.

# వ్యక్తి దారుణ హత్య

నందిగామ ఎన్టీఆర్ జిల్లా నందిగామపాత బైపాస్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయం వెనుక ఖాళీ స్థలాల్లో ఒక వ్యక్తి తీవ్ర గాయాలతో రక్తం మడుగులో మృతి చెందిపడి వుండటాన్ని స్థానికులు గమనించి పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలం వద్దకు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు గురైన వ్యక్తి పట్టణంలోని యాదవ బజార్ కు చెందిన మేకపోతుల శివకుమార్ గా వారి బంధువులు గుర్తించారని గత రాత్రి 9 గంటల సమయంలో ఇంటినుండి బయటికి వెళ్ళాడని తిరిగి అర్ధ రాత్రి ఫోన్ చేస్తే ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది అని బంధువులు తెలిపినట్లు సిఐ కనకారావు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అయన వెల్లడించారు. ఖాళీ ఇళ్ల స్థలాల్లో మృతుడు రక్తపుమడుగులో పడివున్న శివకుమార్ వద్దకు చేరుకున్న బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. శివకుమార్ వివాద రహితుడు అని పథకం ప్రకారమే ఎవరో హత్య చేసి ఉంటారని కుటుంబ సభ్యులు ఆరోపించారు

# మట్టి మాఫియా నుండి మా గ్రామాన్ని కాపాడండి

## దక్షిణ చిరువోలు లంక గ్రామస్తులు వేడుకోలు

అవనిగడ్డ అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని దక్షిణ చిరువోలు లంక లో అక్రమ మట్టి తవ్వకాలను మట్టి మాఫియా యదేచ్ఛగా కొనసాగిస్తున్నది. కృష్ణా నది పరివాహక గ్రామమైన దక్షిణ చిరువోలు లంక లో సుమారు రెండు ఎకరాల మేర 20 అడుగుల లోతు వరకు మట్టి తవ్వకాలు కొనసాగాయి. చుట్టూ పంట పొలాలు, కూతవేటు దూరంలో గృహాలు కృష్ణానదికి ఏ చిన్న వరద వచ్చినా పూర్తిగా మునిగిపోయే గ్రామం దక్షిణ చిరువోలు లంక. ట్రాక్టర్లతో మట్టి రవాణా కొనసాగుతుండడంతో నిన్న కురిసిన చిన్నపాటి వర్షానికి రహదారిపై మట్టి పేరుకు పోయి నడవలేని పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు చెబుతున్నారు. ఇంత దారుణంగా మట్టి తవ్వకాలు జరుగుతుంటే రెవిన్యూ, మైనింగ్, పోలీస్, పంచాయతీ అధికారులు ప్రేక్షక పాత్ర కే పరిమితం కావడం శోచనీయం. ఈ సందర్భంగా మట్టి తవ్వకాలను జనసేన బిజెపి నాయకులు పరిశీలించారు. అనంతరం జనసేన నాయకులు మాట్లాడుతూ ఈ తవ్వకాలలో ప్రజా ప్రతినిధి హస్తం కూడా ఉందని, ఖద్దరు బట్టలలో గాంధేయవాదం బీరువా అరల్లో బ్రాందేయవాదంగా మారిందని అన్నారు. ఏడు దశాబ్దాల స్వతంత్రానికి అవనిగడ్డ విషయానికొస్తే అభివృద్ధి బాల్యం ఆలోచన యవ్వనం అవగాహన వృద్ధాప్యం ఆచరణ మాత్రం మరణ సదృశ్యంగా నేడు నియోజకవర్గం మారిందని జనసేన నాయకులు శేషుబాబు ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేయకపోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు..

# ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ ఇవ్వడం శుభపరిణామం

## ఎమ్మెల్యే మల్లాది

విజయవాడ ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ ఇవ్వడం శుభ పరిణామమని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. విజయవాడ ఓ హోటల్లో ప్రకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ సర్టిఫికెట్ కోర్సుకు సంబంధించిన బ్రోచర్ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పాతూరి నాగభూషణం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫుడ్ పాయిజన్ కొన్ని వేల మంది చనిపోతున్నారని అయితే ఈ ఫుడ్ వ్యాపారం నిర్వహించే ప్రతి ఒక్కరు ఈ ట్రైనింగ్ పొంది సర్టిఫికెట్ పొందడం ద్వారా ఫుడ్ పాయిజన్ ద్వారా సంభవించే మరణాలను అధిగమించవచ్చని తెలిపారు, అలాగే ప్రకార్ ఫౌండేషన్ సెక్రెటరీ అనిల్ కుమార్ మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాల్లో ఈ ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో భవ్య శ్రీ ఎంటర్ప్రైజెస్ వారితో కలిపి ఈ ప్రాజెక్టును నిర్వహిస్తున్నామని తెలిపారు, భవ్య శ్రీ ఎంటర్ప్రైజెస్ మేనేజింగ్ పార్ట్నర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 200 మంది ఏజెంట్స్ ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ప్రభుత్వం వారి నియమ నిబంధనలకు లోబడి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రాజెక్టు హెడ్ సుబ్బారావు, సౌత్ ఇండియా హెడ్ రాహుల్ నాయుడు, ఆన్లైన్ ట్రైనర్ కృష్ణం నాయుడు, తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా చందనోత్సవం

విశాఖపట్నం ప్రభుత్వ శాఖలు, సింహా చల దేవస్థానంలోని అన్ని విభాగాల సహాకారంతో వరాహలక్ష్మీ నృసింహ స్వామి చందనోత్సవం విజయవంతమైందని ఈవో ఎంవీ సూర్యకళ సూర్య కళ తెలిపారు.స్వామివారి నిజరూప దర్శనానికి సుమారు 80 వేల మంది భక్తులు వచ్చారని,చందనోత్సవం సందర్భంగా విక్రయాలు జరిపిన పలు రకాల టికెట్ల ద్వారా దేవస్థానం ఖజానాకు మొత్తం 2.05 కోట్ల ఆదాయం సమకూరిందన్నారు.సాధారణ భక్తుల రూ.300 టికెట్లు 14,298 విక్రయించిన ట్టు పేర్కొన్నారు.అలాగే 15 లడ్డూ ప్రసాదాల విక్రయాల ద్వారా 7,04,250 ఆదాయం వచ్చిందన్నారు.స్వామి వారి చందనాన్ని రేపటి నుంచి విక్రయి స్తున్నట్లు తెలిపారు.ఫొటోలు, వీడియో పై సీపీకి ఫిర్యాదు చేశాంచందనోత్సవ రోజున అంతరాలయంలో గుర్తు తెలియని వ్యక్తులెవరో తీసిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంపై సైబర్క్రైమ్ పోలీసులకు, నగర పోలీస్ కమిషనర్కు ఫిర్యాదు చేసినట్టు సూర్యకళ తెలిపారు. దోషు లను విడిచిపెట్టే ప్రసక్తే లేదని, సంబం ధితులపై తగిన చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు.

# శవాలపై కాసుల వేట

నెల్లూరు, మే 6, నెల్లూరు జిల్లాలో శవాలపై కాసుల వేట కొనసాగిస్తున్నాడు ఓ ప్రభుత్వ వైద్యుడు. ఆర్థిక బాధలతో ఆత్మహత్య చేసుకున్న నిరుపేదలను జలగల్లా పీడిస్తున్నాడు ఆ ప్రబుద్ధుడు. భర్త చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న అభాగ్యురాలిని పైసల కోసం పిశాచిలా వేధించాడు డాక్టర్ సందాని బాష. శవాన్ని పోస్టుమార్టం చేయాలంటే 16 వేలు లంచం కావాలని ఫోన్ పే నంబర్.. లంచం వివరాలు తెల్ల కాగితంపై దర్జాగా రాసిచ్చాడు.డబ్బులు కాస్త తగ్గించుకోవాలని

బాధితురాలి తరఫు వాళ్లు బ్రతిమాలినా కనికరం చూపలేదా డాక్టర్. తనకు.. తన దగ్గర పనిచేసే కాంపౌండర్లకు డబ్బులు పంపమని ఫోన్ లో మాట్లాడి అడ్డంగా దొరికిపోయాడు. ఇదంతా నెల్లూరు జిల్లా ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలలో జరిగింది. ఈ డాక్టర్ వ్యవహారం బట్టబయలు కావడంతో జిల్లా ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. అంతే కాదు ఆయనపై విచారణ జరిపే కొద్దీ గతంలో చేసిన ఘోరాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తుండడంతో అందరూ ఆశ్చర్య పోతున్నారు. పది మందికీ ప్రాణం పోసి, దేవుడు కావాల్సిన డాక్టరయ్య డబ్బు పిశాచి కావడంతో జనం తిట్టిపోస్తున్నారు. బాధితులు పశ్చిమ గోదావరి జిల్లా నుండి బతుకుదెరువు కోసం నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలంలోని ఓ యజమాని దగ్గర పొలం కాపలా కాసేందుకు వచ్చారు. పూటగడవడమే కష్టంగా ఉన్న ఆ పేదల పట్ల వైద్యుడు ప్రవర్తించిన తీరు పలువురి కంట కన్నీరు తెప్పించింది.

# దేవాలయాల అభివృద్ధికి చర్యలు కృషి చేస్తాం

**దేవాదాయ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం**
**కర్నూలు లో దేవాదాయ కార్యాలయాల భవన నిర్మాణాలకు భూమిపూజ చేసిన ఉప ముఖ్యమంత్రి మరియు దేవాదాయ శాఖామాత్యులు కొట్టు సత్యనారాయణ**





కర్నూలు, మే,06 : దేవాలయాల అభివృద్ధికి చర్యలు కృషి చేస్తామని ఉప ముఖ్యమంత్రి మరియు దేవాదాయ శాఖామాత్యులు కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలు నగర శివార్లలో కోటి యాభై లక్షల రూపాయలతో నిర్మించనున్న దేవాదాయ ఉప కమిషనర్, సహాయ కమిషనర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కార్యాలయాల భవన నిర్మాణాలకు ఉప ముఖ్యమంత్రి మరియు దేవాదాయ శాఖామాత్యులు కొట్టు సత్యనారాయణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కర్నూలు నగరంలో దేవాదాయ శాఖ కార్యాలయాలకు సొంత భవనాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. ప్రభుత్వం ఆలోచలనకు అనుగుణంగా వీటిని నిర్మించడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని, అలాగే దేవాదాయ భూములు అన్యాక్రాంతం కాకుండా వాటి పరిరక్షణకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా లబ్దిదారులకు అందరికీ అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. కరోనా మహమ్మారి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆర్ధికంగా కుదుపేసినా, ఏ ఒక్క కుటుంబానికి కూడా ఇబ్బంది లేకుండా ఆదుకున్నామన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఉప ముఖ్యమంత్రి జిల్లాలోని ప్రముఖ రాంబొట్ల దేవాలయం మరియు నగరేశ్వర స్వామి ఆలయాలను సందర్శించారు.. నగరేశ్వర స్వామి దేవాలయం పునరుద్ధరణ కు మరియు రాంభట్ల దేవాలయం గాలిగోపురం నిర్మాణానికి ఫండ్ మంజూరు చేయాల్సిందిగా కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ కోరగా నిధులను మంజూరు చేస్తామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు..దేవాలయ సముదాయ భవన నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు శాసన సభ్యులు హఫీజ్ ఖాన్, పత్తికొండ శాసన సభ్యులు కంగాటి శ్రీదేవి, కోడుమూరు శాసన సభ్యులు జె. సుధాకర్, నగర మేయర్ బి.వై.రామయ్య, దేవాదాయ శాఖ కమిషనర్ హరి జవహర్ లాల్, డిప్యూటీ కమిషనర్ రాణా ప్రతాప్,అసిస్టెంట్ కమిషనర్ లు ఆది శేష నాయుడు, వాణి, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల పితామహుడు సాహు మహారాజ్ 100వ వర్ధంతి



యస్సీ యస్టీ బిసి మైనర్టీ మహిళా ఐక్య వేదిక కర్నూలులోని బి క్యాంప్ నందు గల జిల్లా ప్రధాన కార్యాలయంలో సాహు మహారాజ్ 100 వ వర్ధంతిని మహిళా ఐక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సరస్వతి అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి,రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి లు పాల్గొని సాహు మహారాజ్ చిత్రపటానికి పూలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ 1874 జూన్ 26 న రాధాబాయి, జయసింగ్ ఆబా సాహెబ్ ఘాట్గే దంపతులకు సాహు మహారాజ్ జన్మించారు. సాహు మహారాజ్ కు తల్లిదండ్రులు పెట్టిన పేరు యశ్వంత్ రావు. సాహుమహారాజ్ యుక్త వయసులో అనగా 1894 ఏప్రిల్ 2 న కొల్హాపూర్ సింహాసనాన్ని అధిష్టించారు. సాహు మహారాజ్ బహుజనులకు సామాజిక, న్యాయ, ప్రజాస్వామిక, తాత్విక పునాది ఏర్పరచి ప్రజల రాజుగా మిగిలిపోయిన మహనీయులు అని ఆమె అన్నారు. పితృస్వామ్య,కుల, మత వ్యవస్థల వల్ల స్త్రీల మీద జరుగుతున్న అమానుషాన్ని గ్రహించిన సాహు మహారాజ్ మొదట తన భార్య లక్ష్మీబాయికి యూరోపియన్ టీచర్ల ద్వారా ఆధునిక విద్యను చెప్పించి, సంగీతంలో చిత్రలేఖనంలో ఎంబ్రాయిడరీలో శిక్షణ ఇప్పించారు. మహిళలకు వృత్తి విద్యా శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసిన సాహుమహారాజ్ తన భార్య లక్ష్మీబాయి ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేశారని ఆమె తెలిపారు. కొల్హాపూర్ సంస్థానంలో బాలికల కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ఏర్పాటు చేసి ఉన్నత విద్యలోకి బాలికలను ప్రోత్సహించేందుకు ఉపకారవేతనాలు ప్రోత్సాహక బహుమతులు ఏర్పాటు చేసి,కొల్హాపూర్ రాజారామ్ కాలేజీకి బాలికల ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసిన మహోన్నత వ్యక్తి సాహు మహారాజ్ అని ఆమె తెలిపారు. వెనుకబడిన ఆడపిల్లలకు ఉచిత భోజన వసతి సదుపాయాలు కల్పించారు. 1902 జూలై 26 వ తేదీన భారతదేశ చరిత్రలో ఒక చారిత్రాత్మకంగా ప్రభుత్వ పాలనా వ్యవహారాలలో ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంతా ఉండాలనే ఆలోచనతో ప్రభుత్వ ఉద్యోగాల అన్నింటిలో సామాజికంగా వెనుకబడిన వర్గాల వారికి 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ సాహు మహారాజ్ ఉత్తర్వులను జారీ చేశారు. రిజర్వేషన్లను మొట్టమొదటి సారిగా అమలుచేసి రిజర్వేషన్ల పితామహుడుగా చరిత్రలో నిలిచిన బహుజనుల ఆశాజ్యోతి సాహు మహారాజ్ అని ఆమె అన్నారు. ఒక రాజు అయివుండి, ఇంత నిబద్ధతతో సామాజిక ఉద్యమ చైతన్య కార్యక్రమాలు చేయడము ఒక్క సాహుమహారాజ్ కే సాధ్యమైందని ఆమె అన్నారు. సాహు మహారాజ్ 1922 మే 6న మరణించారాని అతని మరణానంతరం అంత్యక్రియలు సైతం బ్రాహ్మణేత్తర పురోహితుల చేత జరిగాయని ఆమె తెలిపారు. ఆ మహనీయున్ని స్మరించుకొని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు టౌన్ అధ్యక్షురాలు గుడేపోగుల శారా పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబానికి వైఎస్సార్ భీమా అందజేత

తుగ్గలి: తుగ్గలి మండల పరిధిలోని ముక్కెళ్ల గ్రామం నందు వైయస్సార్ భీమా ద్వారా బాధిత కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం రోజున ప్రజాప్రతినిధులు అందజేశారు. గతంలో బైక్ యాక్సిడెంట్ లో చనిపోయిన శ్రీనివాసాచారి కుటుంబానికి వైయస్సార్ బీమా ద్వారా ప్రభుత్వం పది వేలు మంజూరు చేయడంతో శుక్రవారం రోజున బాధిత కుటుంబ సభ్యులు కమ్మరి మల్లేశ్వరీ కు పదివేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ చనిపోయిన వ్యక్తుల కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని, బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ భీమాను లబ్ధిదారులకు అందజేస్తున్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత,ఎంపీటీసీ రసూలమ్మ,మాజీ సర్పంచ్ వెంకటేష్,వైసిపి నాయకులు గోవర్ధన్ రెడ్డి,వెంకట రమణాచారి,వీర రాఘవులు,పంచాయతీ కార్యదర్శి రంగనాథ్,వెల్ఫేర్ అసిస్టెంట్ పెద్దయ్య, ముక్కెళ్ల గ్రామ సచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు ఆనంద్,ముని,చంద్ర,రంగన్న, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## 20 మంది ఎర్రచందనం నరికే కూలీల అరెస్ట్400 కిలోల ఎర్రచందనం స్వాధీనం

బద్వేలు పోరుమామిళ్ళ - గిద్దలూరు మెయిన్ రోడ్డు లోని మలకతువ చెక్ పోస్ట్ వద్ద ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఇద్దరు ప్రధాన స్మగ్లర్ల తో పాటు 20 మంది ఎర్రచందనం నరికే కూలీలు అరెస్ట్.



వీరి వద్ద నుంచి సుమారు 400 కిలోల బరువున్న 20 ఎర్రచందనం దుంగలు, ఒక టయోట ఇన్నోవా కారు, ఒక ఆటో, ఒక బైక్, 19 గొడ్డళ్ళు, 4 పట్టుదు ం ా ళ ు ు స్వాధీనం....సమాచారం వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీ కె.కె.ఎన్ అన్బురాజన్ ఎర్ర చందనం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక.. పి.డి చట్టం ప్రయోగిస్తాం.. ఎర్ర చందనం స్మగ్లర్లను అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన అదనపు ఎస్.పి (ఆపరేషన్స్ ) ఎం. దేవ ప్రసాద్ ఆధ్వర్యంలో మైదుకూరు డి.ఎస్పీ ఎస్.ఆర్ వంశీధర్ గౌడ్, పోరుమామిళ్ల సి.ఐ రమేష్ బాబు, ఎస్.ఐ హరిప్రసాద్, సిబ్బంది ని జిల్లా ఎస్.పి కె.కె.ఎన్ అన్బురాజన్ ప్రత్యేకంగా అభినందించారు.

## సిరివెళ్లకు పవన్ కళ్యాణ్ రాకతో వైసీపీ నేతలు చెక్ పంపిణీ

**మైలేరి మల్లయ్య ఆళ్లగడ్డ జన సేన నాయకులు**



నంద్యాల :- ఆళ్లగడ్డ లో శుక్రవారం నాడు జనసేన పార్టీ ఆఫీస్ లో జనసేన నాయకులు మైలేరి మల్లయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు 8వ తేదీ ఆదివారం ఆళ్లగడ్డ నియోజకవర్గం, సిరివెళ్ల గ్రామానికి రచ్చబండ కార్యక్రమంలో ఆత్మహత్య చేసుకున్న130 కౌలు రైతు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున చెక్కుల పంపిణీ చేస్తారని తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మూడు వేల మంది కౌలు రైతులు అప్పుల భారంతో ఆత్మహత్య చేయుకున్నారని అన్నారు. ఈ ఆత్మహత్యలకు ప్రత్యక్షంగా వైసీపీ కారణంగానే. రైతు దేశానికి వెన్నెముక రైతన్న పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించని ప్రభుత్వం,ఎరువుల ధరలను తగ్గించని ప్రభుత్వం. రైతులు చనిపోయిన తర్వాత ఏడు లక్షల రూపాయలు ఇస్తాను అనడం సిగ్గుచేటని తెలియజేశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 50 మందికి పైగా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. , పవన్ కళ్యాణ్ సిరివెళ్ల గ్రామానికి వస్తున్నారని తెలియగానే స్థానిక ఎమ్మెల్యే సిరివెళ్ల కు వెళ్లి ఒక రైతు కుటుంబానికి చెక్కు ఇవ్వడానికి వెళ్లారు అంటే జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ గారు వస్తున్నారు అని భయంతో ఇప్పుడు రైతులు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. గత ఎన్నికలలో రెండు చోట్లా ఓడించబడిన వ్యక్తి ఆళ్లగడ్డలో జనసేన పార్టీ ఎక్కడుందన్న వ్యక్తులకు జనసేన సత్తా ఏమిటో సిరివెళ్ల రచ్చబండ కార్యక్రమంతో తెలుస్తుందని అన్నారు . ఆత్మహత్య చేసుకున్న ప్రతి కౌలు రైతు కుటుంబానికి ఏడు లక్షల రూపాయలు తక్షణమే అందేలా రైతు కుటుంబాలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని అలాగే కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు కూడా మంజూరు చేయాలని వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరివెళ్ల గ్రామంలో జరగబోయే రచ్చబండ సభలో ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసైనికులు, రైతులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

# చైతూ వెబ్ సిరీస్ పాయింట్ షాకిస్తోందిగా

విక్రమ్.కె.కుమార్ ఏం చేసినా సంథింగ్ స్పెషల్ గా ఉంటుంది. అతడు తెరకెక్కించినవి కొద్ది సినిమాలే అయినా ప్రయోగాల శాతమే ఎక్కువ. వీటిలో మనం- ఇష్క్ లాంటి బ్లాక్ బస్టర్లు ఉన్నాయి. అంతకుముందు బాలీవుడ్ లో 13బి లాంటి హారర్ సినిమా తీసి మెప్పించారు. ఆ సినిమాలో అవిటివాని పాత్ర ఎంతో స్పెషల్. సీరియల్ పాత్రలతోనే భయానికి వినింగ్ ఏంటో చూపించిన ట్యాలెంట్ విక్రమ్ ది. 13 బి చిత్రం అన్ని భాషల ఆడియెన్ కి విపరీతంగా



నచ్చింది. ఇప్పుడు అతడు మరోసారి భారీ ప్రయోగానికి శ్రీకారం చుట్టారని తెలిసింది. అది కూడా అక్కినేని నాగచైతన్యతో కలిసి చేస్తున్న దూత వెబ్ సిరీస్ కోసం అతడు ఎంపిక చేసుకున్న పాయింట్ ఆద్యంతం రక్తి కట్టించనుందట. ఇది కాస్త పారా నార్మల్ యాక్టివిటీ తరహా ఘోస్ట్ స్టోరి. ఆత్మలు కనిపించవు.. కానీ భయపెడతాయి. పగ తీర్చుకుంటాయి. చంపుతాయి. చైతూ కుటుంబం కూడా ఆత్మల భారిన పడుతుంది. అయితే అతడు తన కుటుంబాన్ని కాపాడుకునేందుకు ఏం చేసాడన్నది ఆసక్తికరంగా చూపిస్తున్నారట. సహజంగానే క్రైమ్ .. హారర్ జానర్ అంటే పోలీసుల పాత్ర ఉంటుంది. మరి ఆత్మలు చేసే మర్డర్లను ఇన్వెస్టిగేట్ చేయడం ఎలా? చివరికి నేరస్తుడిని పట్టుకున్నారా? అంటే అక్కడే ఉంది అసలు ట్విస్టు. అసలు నేరస్తుడు అనేవాడే ఉండడు. కేవలం వస్తువులు పగ తీర్చుకుంటాయి. నిర్జీవమైన వస్తువుల్ని అరెస్ట్ చేయడం కుదరదు కదా! అయితే ఇక్కడ పారా నార్మల్ యాక్టివిటీ ఎలిమెంట్ ని విక్రమ్ కె ఉపయోగించుకుంటున్నారట. ఏది ఏమైనా ప్రతిభావంతమైన దర్శకుడు విక్రమ్.కె కుమార్. చైతన్యకు మనం లాంటి క్లాసిక్ హిట్ ఇచ్చాక థాంక్యూ అనే సినిమా చేసాడు. ఇప్పుడు దూత వెబ్ సిరీస్ తో చైతూకి వెబ్ ప్రపంచంలోనూ మరో లెవల్ చూపించాలని తపిస్తున్నాడు.

# టాలీవుడ్ నుంచి మహేష్ కి మాత్రమే ఛాయిస్

తెలుగు సినిమాలు హిందీ బెల్ట్ లో సంచలన విజయాలు సాధిస్తున్నాయి. బాహుబలి1- బాహుబలి 2- సాహో- ఆర్.ఆర్.ఆర్ ఉత్తరాది నుంచి తెచ్చిన వసూళ్లే ఇందుకు నిదర్శనం. కానీ వీటిలో ఒక్క బాహుబలి ఫ్రాంచైజీ మినహా ఏ ఇతర సినిమా ఆశించినంతగా తమిళంలో ఆడలేదు. దీనికి కారణమేమిటీ ? అంటే తంబీల యూనిటీ. తమ హీరోల సినిమాల్ని తప్ప ఇతర భాషల నుంచి వచ్చే సినిమాలను చూసేందుకు ఎవరూ థియేటర్లకు రారు. భాషాభిమానం ప్రాంతీయ అభిమానంలో తమిళ తంబీల్ని కొట్టేవాళ్లు లేరు దేశంలో. ఇది చాలాసార్లు నిరూపణ అయ్యింది. టాలీవుడ్ నుంచి ఎంత పెద్ద హీరో సినిమా వచ్చినా తంబీలు తిరస్కరించారు ఒక్క బాహుబలిని తప్ప. బాహుబలి సిరీస్ సినిమాలు తమిళ ఆడియెన్ నుంచి వంద కోట్లు పైగా కలెక్ట్ చేయడంలో



సక్సెసయ్యాయి. కానీ ఆ తర్వాత ఏ ఇతర తెలుగు సినిమా అక్కడ అంతగా ఆడలేదు. తెలుగు హీరోల్ని ఎంకరేజ్ చేసేందుకు తమిళులు ఏమాత్రం ఆసక్తిగా లేరు. అయితే ఇన్నాళ్టికి ఒక్క మహేష్ కి ఆ అరుదైన అవకాశం దక్కింది. తెలుగు హీరోల్లో అంతో ఇంతో సూపర్ స్టార్ మహేష్ కి తమిళ బెల్ట్ లో ఆదరణ ఉందనడానికి ఇది నిదర్శనం. ఒక తెలుగు సినిమాని 4 ఏఎం షోకి అనుమతించడం అది కూడా ఫ్యాన్స్ షో అంటూ వేయడం హిస్టరీలో ఇదే తొలిసారి. అలాంటి అవకాశం సర్కారు వారి పాటతో మహేష్ కి కలిగింది. అంటే అతడిని ఆరాధించే అభిమానులు తంబీల్లో ఉన్నారని దీనర్థం. చెన్నై రోహిణి సిల్వర్ స్క్రీన్ పై ఈ స్పెషల్ షో పడనుంది. ఫస్ట్ టైమ్ ఎవ్వర్ అంటూ ఇప్పుడు మహేష్ తమిళ అభిమానుల్లో ఒకటే ఆనందం కనిపిస్తోంది. అయితే చెన్నైలో స్థిరపడిన తెలుగు వారు చాలా ఎక్కువ. అందువల్ల మహేష్ సినిమాతో పాటు తెలుగు అగ్ర హీరోల సినిమాలన్నీ చెన్నైలో భారీగా రిలీజవుతుంటాయి. బావున్న సినిమాలకు ఇక్కడ ఆదరణ బావుంటుంది. ఇతర హీరోలతో పోలిస్తే మహేష్ కి మంచి రికార్డులు ఉన్నాయి. చూద్దాం.. చెన్నై బెల్ట్ నుంచి మధురై సహా ఇతర ప్రధాన నగరాల నుంచి సర్కార్ వారి వసూళ్లు ఎలా ఉండనున్నాయో? పాన్ ఇండియా సినిమాలతో మన స్టార్లు దుమ్ము దులిపేస్తున్నారు. పాన్ ఇండియా రేస్ లో ప్రభాస్ - రామ్ చరణ్- ఎన్టీఆర్- యష్ (కన్నడం) ఇప్పటికే సత్తా చాటారు. మునుముందు ఈ రేస్ లోకి మహేష్ కూడా చేరబోతున్నారు. సర్కారు వారి పాట తర్వాత రాజమౌళితో మూవీ కోసం అతడు సన్నాహకాల్లో ఉండడంతో భారీ అంచనాలేర్పడుతున్నాయి. పై పాన్ ఇండియా స్టార్లంతా 1000 కోట్ల క్లబ్ హీరోలు. అందువల్ల మహేష్ మీద బోలెడంత ప్రెజర్ పని చేస్తోంది ఇప్పుడు.

# అతడు 'యూరి' తరహా మ్యాజిక్ చేస్తాడా?

బాలీవుడ్ లో ఉన్న ఫైనెస్ట్ ఆర్టిస్టుల్లో ఆదిత్యరాయ్ కపూర్ ఒకడు. క్లాసిక్ పెర్ఫామెన్సెస్ తో కట్టి పడేయగల సమర్థుడు. గుజారిష్ - ఆషిఖీ 2లో అతడి అసమాన నటప్రదర్శన అందుకు నిదర్శనం. 'యూరి' లాంటి అవకాశాన్ని జస్ట్ లో మిస్సయ్యాడు కానీ.. అతడు ఇంకా పెద్ద స్టార్ గా ఎదిగి ఉండేవాడని అప్పట్లో టాక్ వినిపించింది. ఏదైతేనేం ఇప్పుడు యూరి తరహాలోనే ఓ ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్ తో తన అభిమానులను అలరించేందుకు వస్తున్నాడని తాజా టీజర్ తో ప్రూవ్ చేస్తున్నాడు. ఆదిత్య రాయ్ - సంజన సంఘీ నటించిన 'ఓం: ది బ్యాటిల్ విథిన్' మొదటి టీజర్ విడుదలైంది. జీ స్టూడియోస్ - అహ్మద్ ఖాన్ గతంలో ఆదిత్య రాయ్ కఠినమైన రూపాన్ని ఆవిష్కరించారు. ఇప్పుడు వీడియోలో ఆదిత్య దేశం కోసం చనిపోవడానికి సిద్ధంగా ఉన్న సైనికుడి పాత్రలో కనిపించాడు. ఆదిత్య ప్రత్యర్థులను చితక్కొట్టడం .. యాధృచ్ఛికంగా తుపాకీలను కాల్చడం వంటి భీకరమైన యాక్షన్ విన్యాసాలు రక్తి కట్టిస్తున్నాయి. హై-ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలతో టీజర్ ప్యాక్ చేసి విడుదల చేయడం ఆసక్తికరం. బాలీవుడ్ లోని దేశభక్తి చిత్రాలలో ఓం కూడా ఒక ప్రత్యేక చిత్రంగా చేరిపోతుందని టీజర్ భరోసానిస్తోంది. అయితే యూరి తరహాలోనే ఈ చిత్రం ఆద్యంతం గ్రిప్పింగ్ నేరేషన్ తో తెరకెక్కిందా లేదా? అన్నది పూర్తి సినిమా చూస్తే కానీ చెప్పలేం. విక్కీ కౌశల్ తరహాలోనే గొప్ప ప్రతిభావంతుడైన ఆదిత్య రాయ్ ఈ సినిమాతో ఎలాంటి మ్యాజిక్ చేస్తాడు? అన్నది వేచి చూడాలి. ఈ సినిమా కోసం సన్నద్ధమవుతున్న విధానంపై ఆదిత్య ఇంతకుముందు మాట్లాడాడు. కఠినమైన వర్కౌట్ పాలన గురించి ఓపెన్ గా చర్చించాడు. "ఇది ఒక అద్భుతమైన ప్రయాణం.. నా అభిమానులందరితో సినిమా విజువల్స్ పంచుకోవడం నాకు చాలా ఆనందాన్ని ఇస్తుంది. ఇది సవాలుగా ఉన్నా కానీ లాభదాయకమైన ప్రయత్నం. సపోర్ట్ చేసినందుకు నా దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు. ఈ సంపూర్ణ ఎంటర్ టైనర్ లో అన్ని ఎలిమెంట్స్ ప్రేక్షకులకు నచ్చుతాయి. ఆదరిస్తారని నేను నమ్ముతున్నాను! " అని రాసాడు. కపిల్ వర్మ ఈ చిత్రంతో దర్శకుడిగా ప్రయాణం మొదలు పెట్టాడు. "ఇది హిందీ చిత్రాల ప్రపంచంలోకి నా మొదటి వెంచర్.. ఇప్పటివరకు అద్భుతమైన ప్రయాణం. నమ్మశక్యం కాని నటీనటులు సాంకేతిక నిపుణులతో 'హట: ది బ్యాటిల విథిన్' తెరకెక్కింది. అభిమానులందరి కోసం ఒక క్లిష్టమైన డిజైన్ తో రూపొందించిన భారీ కాన్వాస్ ఉన్న చిత్రమిది. సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి వేచి ఉండలేం" అని అన్నారు. జీ స్టూడియోస్- అహ్మద్ ఖాన్ సమర్పణలో జీ స్టూడియోస్- షైరా ఖాన్ - అహ్మద్ ఖాన్ ల ఎ పేపర్ డాల్ ఎంటర్ టైన్ మెంట్ ప్రొడక్షన్ బ్యానర్లలో కపిల్ వర్మ దర్శకత్వం వహించిన 'ఓఎమ్ -ది బ్యాటిల్ విథిన్' 2022 జూలై 1న విడుదలకు సిద్ధంగా ఉంది. ఓం మాత్రమే కాకుండా ఆదిత్య నుంచి విడుదలకు అనేక ప్రాజెక్ట్ లు రెడీగా ఉన్నాయి.

# 'ఇదేం షాట్ వార్నర్ భయ్యా.. మైండ్ బ్లాంక్'.. వీడియో వైరల్



ఐపీఎల్-2022లో గురువారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ అదరగొట్టాడు. ఈ మ్యాచ్‌లో ఆరంభంలో కాస్త నెమ్మదిగా ఆడిన వార్నర్.. తరువాత గేర్ మార్చి బౌండరీల వర్షం కురిపించాడు. 58 బంతుల్లో ఏకంగా 12 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 92 పరుగులతో వార్నర్ అజేయంగా నిలిచాడు. కాగా భువనేశ్వర్ కుమార్ ఓవర్‌లో వార్నర్ ఆడిన షాట్ మ్యాచ్‌కే హైలెట్‌గా నిలిచింది. ఢిల్లీ ఇన్నింగ్స్ 18 ఓవర్‌లో భువనేశ్వర్ కుమార్ తొలి బంతిని వేయడానికి సిద్దమయ్యాడు. అయితే స్ట్రైక్‌లో ఉన్న వార్నర్ స్విచ్ హిట్ ఆడేందుకు రెడీ అయ్యాడు. అయితే ముందుగానే పసికట్టిన భువీ.. వైడ్ యార్కర్ వేశాడు. అయితే భువనేశ్వర్ బౌలింగ్ తగ్గట్టుగానే.. వార్నర్ క్షణాల్లో తన ప్లాన్ మార్చుకుని రైట్ హ్యాండర్ ఆడినట్లు షార్ట్ థర్డ్ మ్యాన్ దిశగా బౌండరీ బాదాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా ఈ వీడియోపై నెటిజన్ స్పందిస్తూ.."ఇదేం షాట్ వార్నర్ భయ్యా.. మైండ్ బ్లాంక్" అని కామెంట్ చేశాడు. ఇక ఈ మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్‌పై ఢిల్లీ 21 పరుగుల తేడాతో విజయం సాధించింది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**